AKANDA BHOOMI RNI : APTEL/2022/84042
అఖండ భూమి
ఎడిటర్: యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక
విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో అనుభవం ఆసక్తి ఉన్నవారు జిల్లా ఇన్చార్జిలు నియోజకవర్గం మండల రిపోర్టర్లుగా కావలెను
పూర్తి వివరాలకు సంప్రదించండి
9441626873 9440912389

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




సంపుటి : 02 సంచిక : 283, ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, బుధవారం 13-11-2024 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## నాకు నువ్వు.. నీకు నేను..

కిమ్-పుతిన్ మధ్య రక్షణ ఒప్పందం

ఉత్తరకొరియా-రష్యా మధ్య స్నేహం మరింత బలపడుతోంది.

శత్రుదేశం నుంచి దాడి జరిగితే ఈ రెండు ఒకదానికొకటి సహకరించుకునేలా రక్షణ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి.




## పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధింపు

మణిపూర్‌లోని పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించినట్లు అధికారులు మంగళవారం తెలిపారు.

సున్నితమైన ప్రాంతాల్లో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాయని అన్నారు.

ఇంఫాల్ : మణిపూర్‌లోని పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించినట్లు అధికారులు మంగళవారం తెలిపారు. సున్నితమైన ప్రాంతాల్లో పోలీసులు మిగతా 2లో



### కేసుల మీద కాదు...

## వీటిపై దృష్టిపెట్టండి




ఈ వార్త చదువుతుంటేనే హృదయం ద్రవిస్తోంది

మరోసారి కూటమి ప్రభుత్వంపై 'ఎక్స్' వేదికగా మాజీ మంత్రి విమర్శలు

ఎన్‌టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలులో జరిగిన ఘటనను ప్రస్తావిస్తూ ట్వీట్

ఏడాది బాలుడిని కరిచి చంపేసిన కుక్కలు

ఇలాంటి వాటిపై దృష్టిపెట్టాలంటూ కూటమి ప్రభుత్వానికి అంబటి హితవు

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మరోసారి కూటమి ప్రభుత్వంపై మిగతా 2లో

### మంత్రి లోకేశ్ కృషితో రాష్ట్రానికి

## మరో భారీ పెట్టుబడి

రాష్ట్రానికి పెట్టుబడుల కోసం మంత్రి నారా లోకేశ్ చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి.

రానున్న 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యాన్ని చేరుకునేందుకు ఉద్యోగాల కల్పన సబ్ కమిటీ ఛైర్మన్‌గా లోకేశ్ ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నారు.

రూ. 65 వేల కోట్ల పెట్టుబడులకు రిలయన్స్ ఎనర్జీ సంసిద్ధత

నేడు సీఎం చంద్రబాబు సమక్షంలో అవగాహన ఒప్పందం

వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే మంత్రిగా లోకేశ్ లక్ష్యం




రాష్ట్రానికి పెట్టుబడుల కోసం మంత్రి నారా లోకేశ్ చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. రానున్న 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యాన్ని చేరుకునేందుకు మిగతా 2లో

### పోలీస్ శాఖకు

## పూర్వ వైభవం



పోలీస్ శాఖకు 2024- 25 బడ్జెట్‌లో రూ.8,495 కోట్ల కేటాయింపు

గత ప్రభుత్వ పాలనలో అర కొర సౌకర్యాలతో పోలీసులు ఎన్నో కష్టాలు పడ్డారన్న హోంమంత్రి

రాష్ట్రంలో కొత్తగా 4 స్పెషల్ పోలీస్ బెటాలియన్లు ఏర్పాటు చేస్తామన్న మంత్రి అనిత మిగతా 2లో

### ఎమ్మెల్యేలను కొనడం..

## ప్రభుత్వాలను కూల్చడం!

### మోదీకి తెలిసింది అదే

- ఎమ్మెల్యేలను కొనడం, ప్రభుత్వాలను కూల్చడం, ప్రతిపక్షాలను అణచేయడం.. ఇవే ప్రధాని మోదీకి తెలుసంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విరుచుకుపడ్డారు.
- బీజేపీ 'విభజన' ఎన్నికల నినాదాలు కేవలం తమకు కావాల్సిన కొందరు వ్యాపారవేత్తల కోసమేనని ఆరోపించారు.




## బడ్జెట్‌కు సిద్ధమవుతోన్న నిర్మలమ్మ

### వచ్చే నెల రాష్ట్రాల ఆర్థికమంత్రులతో భేటీ

వచ్చే ఆర్థిక సంవత్సరం బడ్జెట్ కోసం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ కసరత్తులు చేస్తున్నారు.

దానిలోభాగంగా రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో ఆమె భేటీ కానున్నారు.



దిల్లీ: వచ్చే ఆర్థిక సంవత్సరం బడ్జెట్ కోసం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ కసరత్తులు చేస్తున్నారు .దానిలోభాగంగా రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో ఆమె భేటీ కానున్నారు. డిసెంబర్ 21-22 తేదీల్లో మిగతా 2లో

### దేశాభివృద్ధిలో యువత

## కీలకపాత్ర పోషించాలి



- కేంద్రీయ విద్యాలయాలు శక్తివంతమైన మినీ ఇండియా లాంటివని, ప్రతీ పాఠశాల భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిబింబంగా నిలుస్తుందని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు.
- తిరుమలగిరి కేంద్రీయ విద్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన రాష్ట్రీయ ఏక్తా పర్వ్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

హైదరాబాద్: కేంద్రీయ విద్యాలయాలు శక్తివంతమైన మినీ ఇండియా లాంటివని, ప్రతీ పాఠశాల భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిబింబంగా నిలుస్తుందని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. తిరుమలగిరి కేంద్రీయ విద్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన రాష్ట్రీయ ఏక్తా పర్వ్‌ను మిగతా 2లో

### లగచర్లలో ప్రభుత్వ దమనకాండ..

## వారిని వెంటనే విడుదల చేయాలి

ఇదేనా నీ పాలన.. రేవంత్‌పై హరీష్ కామెంట్స్

అర్ధరాత్రి అరెస్టు చేసిన లగచర్ల వాసులను వెంటనే విడుదల చేయాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

ఫార్మా కంపెనీని వ్యతిరేకించిన వారిపట్ల ప్రభుత్వం అమానుషంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు.




హైదరాబాద్: పంద్రాగస్టులోపు సంపూర్ణ రుణమాఫీ చేస్తానని దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పారని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఎంతో భక్తితో వేములవాడ రాజరాజేశ్వర స్వామిని కొలుస్తారని.. అలాంటి రాజన్న మీద ఒట్టు పెట్టి రేవంత్ మాట తప్పాడని విమర్శించారు. వేములవాడ రాజన్న దర్శనం అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. పాలకుడే పాపం చేస్తే ఆ రాష్ట్రానికి అరిష్టం పడుతుంది.. ప్రజలకు శాపంగా మారుతుం దని తెలిపారు. అందుకే రేవంత్ చేసిన పాపం ప్రజలకు శాపం కావద్దని వేములవాడ రాజన్నకు మొక్కుకున్నానని తెలిపారు. ఆయనకు జ్ఞానోదయం చేయాలని వేడుకు న్నానని చెప్పారు.పంటలకు మద్దతు ధర రాక, అకాల వర్షాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. మద్దతు ధర రాకపోవడంతో రైతులు తమ పంటను దళారులకు అమ్ముకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పౌరస రఫరాల శాఖ మంత్రిగా గంగుల కమలాకర్ ఉన్నప్పుడు, బీఆర్ఎస్ ప్రభుత్వం చివరి గింజ దాకా కొనుగోలు చేసిందని గుర్తు చేశారు. వడ్లకు బోనస్ ఇచ్చామని మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో అబద్ధాలు చెబుతున్నారని మండి పడ్డారు. ఇప్పటికే రేవంత్ రెడ్డి రైతుబంధు ఎగ్గొట్టిండని.. యాసంగి పంటకు అయినా రైతుబంధు ఇచ్చేలా చూడాలని దేవుణ్ని కోరుకున్నానని అన్నారు. దేవుళ్ల మీద ఒట్లు పెట్టి మాట తప్పిన రేవంత్ రెడ్డి భయం లేదు.. భక్తి లేదన్న అనుమానం కలుగు తుందని వ్యాఖ్యా నించారు.ఆరు గ్యారంటీలు,

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. మంగళవారం ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి ఆయన హస్తినా టూర్ కు బయలుదేరారు.
- మరో వైపు జార్కండ్ ఎన్నికల ప్రచారంలో ఉన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సైతం అక్కడి నుంచి ఇవాళ ఢిల్లీకి చేరుకుంటారు.
- రాత్రి ఢిల్లీలోనే బస చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి బుధవారం మహారాష్ట్రకు వెళ్లనున్నారు.
- ఈ నేపథ్యంలో తెలంగాణలో ప్రచారాన్ని ఒంటిచేత్తో ముందుకు తీసుకెళ్లిన రేవంత్ రెడ్డి క్రేజ్ ను ఉపయోగించుకునేందుకు కూటమి నేతలు సిద్ధమయ్యారు
- తెలంగాణలో తరహాలో సక్సెస్ మంత్రాను సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని మహా అఘాడి నేతలు రేవంత్ రెడ్డిని కోరారుఈ నేపథ్యంలో ప్రచార వ్యూహాలను, అనుసరించాల్సిన విధానాలను కూటమి నేతలకు సీఎం రేవంత్ రెడ్డి వివరించనున్నారు.
- కూటమి తరపున పెద్దఎత్తున ర్యాలీలు, రోడ్ షోలు, కార్నర్ మీటింగ్‌లకు ప్లాన్ చేస్తున్న తరుణంలో వచ్చే వారం మరోమారు మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి సీఎం వెళ్లనున్నట్లు తెలుస్తున్నది.

## ఢిల్లీ టు ముంబయి..

### సీఎం రేవంత్ రెడ్డి క్రేజ్ తో ఖతర్నాక్ ప్లాన్




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. మంగళవారం ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి ఆయన హస్తినా టూర్ కు బయలుదేరారు.మరో వైపు జార్కండ్ ఎన్నికల ప్రచారంలో ఉన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సైతం అక్కడి నుంచి ఇవాళ ఢిల్లీకి చేరుకుంటారు. అక్కడ వీరిరువురు ఏఐసీసీ అంతర్గత సమావేశానికి హాజరుకానున్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీ పెద్దలతో భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. మంత్రివర్గ విస్తరణ, స్థానిక సంస్థల ఎన్నికలు, కులగణన వంటి కీలకమైన అంశాలపై చర్చ జరుగుతున్న వేళ సీఎం ఢిల్లీ పర్యటనకు వెళ్లడం ప్రాధాన్యత సంతరించుకుంది.

సీఎం రేవంత్ క్రేజ్ యూజ్ చేసుకునేలా..

రాత్రి ఢిల్లీలోనే బస చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి బుధవారం మహారాష్ట్రకు వెళ్లనున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు మరో వారం రోజులే గడువు ఉండటంతో అన్ని పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో ప్రచారాన్ని ఒంటిచేత్తో ముందుకు తీసుకెళ్లిన రేవంత్ రెడ్డి క్రేజ్ ను ఉపయోగించుకునేందుకు కూటమి నేతలు సిద్ధమయ్యారు. తెలంగాణలో తరహాలో సక్సెస్ మంత్రాను సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని మహా అఘాడి నేతలు రేవంత్ రెడ్డిని కోరారుఈ నేపథ్యంలో ప్రచార వ్యూహాలను, అనుసరించాల్సిన విధానాలను కూటమి నేతలకు సీఎం రేవంత్ రెడ్డి వివరించనున్నారు. మహారాష్ట్రలో ర్యాలీలు, రోడ్డు, షోలు, కార్నర్ మీటింగ్ లకు సిబంధించిన కార్యాచరణను సీఎం మహా నేతలకు వివరించనున్నారు. అలాగే అక్కడ ఎన్నికల ప్రచారంలో సైతం పాల్గొననున్నారు. అనంతరం హైదరాబాద్ కు తిరిగి చేరుకోనున్నారు. కూటమి తరపున పెద్దఎత్తున ర్యాలీలు, రోడ్ షోలు, కార్నర్ మీటింగ్‌లకు ప్లాన్ చేస్తున్న తరుణంలో వచ్చే వారం మరోమారు మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి సీఎం వెళ్లనున్నట్లు తెలుస్తున్నది.కాగా "పది నెలల్లో తెలంగాణ ఏం కోల్పోయిందో తెలిసి వచ్చిందని నిన్న, మొన్న మిగతా 2లో

### నాలుగైదు నెలల్లో

## ఏఐ సిటీ నిర్మిస్తాం



ఏఐ రంగానికి పెద్దపీట వేస్తున్నామని, మరో నాలుగైదు నెలల్లో పీపీపీ విధానంలో ఏఐ సిటీని నిర్మిస్తామని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

"అన్ని రకాల పెట్టుబడులకు హైదరాబాద్ అనుకూలం. గ్లోబల్ క్యాపబులిటీ సెంటర్లు హైదరాబాద్‌లో నెలకొల్పుతున్నారు.

హైదరాబాద్: ఏఐ రంగానికి పెద్దపీట వేస్తున్నా మని, మరో నాలుగైదు నెలల్లో పీపీపీ విధానంలో ఏఐ సిటీని నిర్మిస్తామని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.గ్లోబల్ లాజిక్ సాఫ్ట్‌వేర్ నూత న కార్యాల యాన్ని మిగతా 2లో

అఖండ భూమి

బుదవారం 13-11-2024

# ఎమ్మెల్యేలను కొనడం.. ప్రభుత్వాలను కూల్చడం!

న్యూఢిల్లీ, : ఎమ్మెల్యేలను కొనడం, ప్రభుత్వాలను కూల్చడం, ప్రతిపక్షాలను అణచేయడం.. ఇవే ప్రధాని మోదీకి తెలుసంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విరుచుకుపడ్డారు. బీజేపీ 'విభజన' ఎన్నికల నినాదాలు కేవలం తమకు కావాల్సిన కొందరు వ్యాపారవేత్తల కోసమేనని ఆరోపించారు. సోమవారం ఝూర?ండ్‌లో పార్టీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఖర్గే మాట్లాడారు. అదానీ, అంబానీతో కలసి మోదీ, అమిత్ షా కేంద్రాన్ని నడుపుతున్నారన్నారు. 'ఇచ్చిన హామీలను ఎన్నటికీ నెరవేర్చని ఓ అబద్ధాల కోరు మోదీ.. కనీసం మణిపూర్‌ను సందర్శించే ధైర్యం చేయలేకపోతున్నారాయన.. సుదీర్ఘ బీజేపీ పాలన నడుస్తున్న గుజరాత్‌లో ఏమైనా స్వర్ణయుగం వచ్చిందా..? కాషాయ వస్త్రాలతో సాధువుల్లా వచ్చి కొందరు ముఖ్యమంత్రులు (యోగిని ఉద్దేశించి) అయ్యారు. విభజిస్తే నరికేస్తామంటూ ఉగ్రవాదుల భాష మాట్లాడుతున్నారు' అంటూ వ్యాఖ్యానించారు. ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ మండిపడింది. ఖర్గేను హిందూ వ్యతిరేకి, సనాతన వ్యతిరేకిగా అభివర్ణించింది.

# బడ్జెట్‌కు సిద్ధమవుతోన్న నిర్మలమ్మ

ఈ సమావేశం ఉండనుందని సంబంధిత అధికారులు వెల్లడించారు. రాజస్థాన్‌లో ఈ సంప్రదింపులు జరగనున్నాయి.ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే కేంద్ర బడ్జెట్‌కు సంబంధించి రాష్ట్రాలు తమ సూచనలు తెలియజేసేందుకు రెండురోజుల పాటు ఆర్థిక మంత్రులతో సీతారామన్ భేటీ కానున్నారు. అప్పుడే జీఎస్టీ కౌన్సిల్ సమావేశం కూడా ఉంటుందని అధికారులు వెల్లడించారు. ఈసారి జరగబోయేది 55వ జీఎస్టీ మండలి సమావేశం. ఇదిలాఉంటే.. జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీని రద్దు చేయాలన్న డిమాండ్లు వెల్లువెత్తుతున్నవేళ సెప్టెంబర్‌లో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలోనే నిర్ణయం వెలువడుతుందని అందరూ ఆశించారు. కానీ, దీనిపై సుదీర్ఘంగా చర్చించిన మండలి.. మంత్రుల బృందానికి ఆ బాధ్యతను అప్పగించింది.

బిజినెస్ క్లాస్'ష

బిహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌధరి నేతృత్వంలో జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై ఏర్పాటైన మంత్రుల బృందానికే ఈ బాధ్యతనూ కట్టబెట్టింది. కొంతమంది కొత్త సభ్యులు ఈ బృందంలో చేరతారని, అక్టోబర్ చివరికి నివేదిక సమర్పిస్తారని ఆ సందర్భంగా నిర్మలా సీతారామన్ తెలిపారు. కాగా, జీవిత, ఆరోగ్యబీమా ప్రీమియంలపై జీఎస్టీ తగ్గించడం పైనే మంత్రుల బృందం మొగ్గుచూపింది.

# కేసుల మీద కాదు... వీటిపై దృష్టిపెట్టండి

'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా విమర్శలు గుప్పించారు. వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తల అరెస్టులు, కేసుల మీద కాకుండా రాష్ట్రంలో జరిగిన ఇలాంటి ఘటనపై దృష్టిసారించాలంటూ ఎన్‌టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలులో జరిగిన ఘటన తాలూకు పేపర్ క్లిప్‌ను పంచుకున్నారు. ఈ ఘటనలో ఏడాది బాలుడిని కుక్కల కరిచి చంపేశాయి. ఈ ఘటనపై అంబటి స్పందించారు. "వాడి మీద కేసు పెడదాం... వీళ్ళని బొక్కలో వేద్దాం... మొత్తాన్ని చితక్కొడదాం... అనే వాటి మీద నుంచి దృష్టి ఇలాంటి ఘోరాల మీద పెట్టండి. ఈ వార్త చదువుతుంటేనే హృదయం ద్రవిస్తోంది" అని ఆయన ట్వీట్ చేశారు.

# నాలుగైదు నెలల్లో ఏఐ సిటీ నిర్మిస్తాం

ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు."అన్ని రకాల పెట్టుబడులకు హైదరాబాద్ అనుకూలం. గ్లోబల్ క్యాపబులిటీ సెంటర్లు హైదరాబాద్‌లో నెలకొల్పుతున్నారు. పెట్టుబడిదారులకు ప్రభుత్వం తగిన తోడ్పాటునందిస్తోంది. బహుళజాతి కంపెనీలే కాకుండా ఎంఎస్‌ఎంఈలకు ప్రోత్సాహం అందిస్తున్నాం. ప్రస్తుతం ఐటీ ఎగుమతులు 12 శాతానికి చేరాయి. వచ్చే ఐదేళ్లలో 20శాతానికి ఐటీ ఎగుమతులను పెంచేలా ప్రణాళిక రూపొందించాం. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోనూ ఐటీ కంపెనీలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పిస్తున్నాం. స్కిల్ యూనివర్సిటీ ద్వారా యువతలో నైపుణ్యాలు పెంపొందిస్తున్నాం. మలేసియాలోని తెలుగువాళ్లు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నారు" అని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

# పోలీస్ శాఖకు పూర్వ వైభవం

రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పోలీస్ శాఖకు 2024- 25 బడ్జెట్‌లో రూ.8,495 కోట్లు కేటాయించడం జరిగిందని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో అర కొర సౌకర్యాలతో పోలీసులు ఎన్నో కష్టాలు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పోలీస్ శాఖలో ప్రక్షాళన చేపట్టిందన్నారు. పోలీసు బలగాల ఆధునికీకరణ, మౌలిక వసతుల కోసం ఇప్పటికే రూ.62 కోట్ల నిధులు విడుదల అయ్యాయన్నారు. శ్రీకాకుళం, చిత్తూరు, ప్రకాశం, రాజమహేంద్రవరంలో కొత్తగా 4 స్పెషల్ పోలీస్ బెటాలియన్లు ఏర్పాటు చేస్తామన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రాన్ని పట్టిపీడించిన మాదక ద్రవ్యాలను రాష్ట్రం నుంచి తరిమికొట్టేందుకు తమ ప్రభుత్వం నిబద్ధతతో ఉందన్నారు. అందుకే యాంటీ నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. డ్రగ్స్ కేసుల సత్వర పరిష్కారానికి 13 ఫాస్ట్ ట్రాక్ ఎన్‌డీపీఎస్ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. విద్యార్థులను మత్తుకు బానిసలు కాకుండా ఉంచేందుకు ఉన్నత విద్యా సంస్థల్లో 3,172 యూనిట్లకు శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణకు ప్రతి జిల్లాలో సైబర్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామన్నారు. మహిళల రక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేకంగా 300 మంది సిబ్బందితో ఉమెన్ హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి అనిత తెలిపారు.

# ఢిల్లీ టు ముంబయి..

ఒక పెద్దాయన మాట్లాడుతున్నడు. ఏం కోల్పోయిందయా.. మీ ఇంట్లో నలుగురు ఉద్యోగాలు కోల్పోయారు. తెలంగాణలో వేలాది మందికి ఉద్యోగాలు వచ్చాయి. రైతులకు రుణ మాఫీ జరిగింది. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, పేదలకు ఉచిత విద్యుత్తు, రూ.500లకే సిలిండర్‌ను ఈ ప్రభుత్వం ఇస్తోంది. రాష్ట్రానికి ఏమీ బాధ లేదు నాయనా.. నువ్వు సంతోషంగా అక్కడే పండుకో.. నీతో ఏం పని లేదు. తెలంగాణ సమాజం నిన్ను మరిచిపోయింది" అంటూ మాజీ సీఎం కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. అసెంబ్లీ తర్వాత పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు గాడిద గుడ్డు ఇచ్చారని, అయినా, బుద్ధి మారలేదని విమర్శించారు. ఇప్పటికైనా మారాలని, ప్రభుత్వం చేపడుతున్న మంచి కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలని, నిర్ణయాల్లో లోపాలుంటే ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా సూచనలు చేయాలని కోరారు.అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు (ఏఎంవీఐ)గా ఎంపికైన 96 మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చేందుకు ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి పొన్నం ప్రభాకర్, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాసరాజ్, కలెక్టర్ అనుదీప్, జాయింట్ కమిషనర్ రమేశ్ చిదురతో కలిసి పది మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా.. ఈ పది నెలల్లో తెలంగాణలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. టీచర్లకు పదోన్నతులు ఇచ్చామని, బదిలీలు చేశామని చెప్పారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించామని, త్వరలో 563 మంది అధికారులను తెలంగాణకు అందిస్తామని తెలిపారు. "బడి దొంగలను విన్నాం. కానీ.. అసెంబ్లీకి రానోళ్లను ఎప్పుడైనా చూశామా? శాసనసభ సమావేశాలు జరుగుతున్నాయంటే ప్రతిపక్షం పోటీ పడి వచ్చి ప్రభుత్వాన్ని నిలదీయాలి. అడగాలి. కడగాలి. ఆయన రానే రాడు. ఉల్టా అయిపోయింది. రమ్మని మేం అడుక్కోవాల్సి వస్తోంది. తెలంగాణలో విచిత్ర పరిస్థితి ఉంది" అని విమర్శించారు.

సారా బుడ్లతో దీపావళా..?

దీపావళికి చిచ్చు బుడ్లతో పండుగ చేసుకుంటామని, కానీ, కొంతమంది సారా బుడ్లతో దావత్ చేసుకున్నామని అంటున్నారని, ఆ దావత్‌లో డ్రగ్స్ తీసుకున్నోళ్లు దొరికితే వాళ్లను ఎలా పట్టుకుంటారని అడుగుతున్నారంటూ బీఆర్ఎస్ నాయకులపై సీఎం రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. ఇలాంటి వాళ్లు సమాజానికి చీడ పురుగులని, వారిని సామాజిక బహిష్కరణ చేయాలని పిలుపునిచ్చారు. ఫామ్ హౌస్‌ల్లో డ్రగ్స్ తీసుకునే వాళ్లు మనకు ఆదర్శం కాదని స్పష్టం చేశారు. "మన పిల్లలు చెడిపోతే మనం ఎంత గొప్పవాళ్లమైనా.. ఎంత సంపాదించినా.. ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా వృథానే. మనం ఎంత సాధించినా నిష్ప్రయోజనమే. వ్యసనాలకు బానిసలైన పిల్లల వల్ల కుటుంబాలు కుప్పకూలుతయి. పిల్లలను నియంత్రించేలా మనం సామాజిక బాధ్యతగా సహకరించాలి. పక్క రాష్ట్రాలు, దేశాల నుంచి రోడ్డు మార్గంలో డ్రగ్స్ వస్తున్నాయి. రవాణా, పోలీస్ విభాగాలు కఠినంగా ఉండాలి. గంజాయి వాసన వచ్చిందంటే కూకటివేళ్లతో పెకిలించాలి. తెలంగాణ సరిహద్దుల్లో ఎవడైనా డ్రగ్స్‌తో కాలు పెట్టాలంటే వారి వెన్నులో చలి జ్వరం రావాలి" అని దిశానిర్దేశం చేశారు. గంజాయి వ్యసనానికి బానిసలై ఇప్పుడు ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు, వైద్య విద్య చదివే పిల్లలు వాటిని అమ్మే దుస్థితికి దిగజారారని, ఈ పరిస్థితి మారాలని ఆకాంక్షించారు.

నెలకొక్కసారైనా స్వగ్రామాలకు వెళ్లండి

ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశమున్నా.. పరీక్షలు నిర్వహించకుండా నాటి పాలకులు బాధ్యతారహితంగా వ్యవహరించారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కోర్టులు, వివాదాల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి న్యాయ నిపుణులను సంప్రదించి.. న్యాయస్థానాల్లో బలంగా వాదనలు వినిపించి, చిక్కుముళ్లు విప్పి.. పది నెలల్లో 50 వేల మందికి నియామక పత్రాలు అందించడం గర్వంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆనాడు నిరుద్యోగులకు మాట ఇచ్చానని, మిమ్మల్ని నమ్మించి మోసం చేసిన వారి ఉద్యోగాలు ఊడగొడితే మీకు ఉద్యోగాలు వస్తాయని చెప్పానని, ఇప్పుడు అదే జరిగిందని, మీకు ఉద్యోగాలు వస్తున్నాయని స్పష్టం చేశారు. "గ్రామంలో ఎవరికైనా ఉద్యోగం వస్తే వారిని స్ఫూర్తిగా తీసుకొని మిగతా వాళ్లు చదువుతారు. మిమ్మల్ని చూసినప్పుడు ఇతర పిల్లల తల్లిదండ్రులకూ విశ్వాసం వస్తుంది. కుటుంబంలో ఒక్క ప్రభుత్వ ఉద్యోగం వస్తే ఆ కుటుంబ జీవన ప్రమాణాలు మారతాయి.సామాజిక బాధ్యతగా భావించి నెలకు ఒక్కసారైనా స్వగ్రామాలకు వెళ్లండి. ప్రభుత్వ, రెసిడెన్షియల్ స్కూళ్లలో చదువుకునే విద్యార్థులతో మాట్లాడండి. వాళ్లకు ప్రభుత్వం పట్ల విశ్వాసం కల్పించండి. చదువు సమాజంలో గుర్తింపు, గౌరవాన్ని ఇస్తుందనే అవగాహన కల్పించండి" అని సూచించారు. ఉద్యోగం బాధ్యత కాదని, భావోద్వేగమని అన్నారు.

# మంత్రి లోకేశ్ కృషితో రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి



ఉద్యోగాల కల్పన సబ్ కమిటీ చైర్మన్‌గా లోకేశ్ ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నారు. అమెరికా పర్యటనకు ముందు ముంబైలో రిలయన్స్ సంస్థతో జరిపిన చర్చలు ఫలవంతం అయ్యాయి. ఆయన కృషితో రాష్ట్రంలో రూ.65 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సిద్ధమైంది. గుజరాత్ తర్వాత రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఏపీలో మాత్రమే ఇంత పెద్దఎత్తున పెట్టుబడులకు సిద్ధమైంది. ఏపీలో 500 అధునాతన బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతోంది.అమెరికా పర్యటనకు ముందు ముంబైలో పలువురు పారిశ్రామిక వేత్తలతో లోకేశ్ భేటీ అయ్యారు. ఆ సమయంలో రిలయన్స్ చైర్మన్ ముకేశ్ అంబానీ, రిలయన్స్ క్లీన్ ఎనర్జీకి నేతృత్వం వహిస్తున్న అనంత్ అంబానీని కూడా కలిశారు. గ్రీన్ ఎనర్జీ, క్లీన్ ఎనర్జీ రంగాలకు ఏపీ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. రాష్ట్రంలో పెట్టబడులకు సంబంధించి అనంత్ అంబానీ, లోకేశ్ మధ్య అప్పుడే ఓ అవగాహన కుదిరింది. రాష్ట్రంలో పెట్టుబడులకు పూర్తిస్థాయి రోడ్ మ్యాప్‌తో ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో అమరావతిలో ఏపీ పరిశ్రమల శాఖ, రిలయన్స్ ఇండస్ట్రీస్ మధ్య అవగాహన ఒప్పందం చేసుకోనున్నారు. లోకేశ్ కృషితో ఇప్పటికే ఏపీలో సౌర, పవన విద్యుత్ రంగంలో రూ. 40 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు టాటా పవర్ ముందుకు వచ్చింది. రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణ కోసం ఎటువంటి హడావుడి లేకుండా లోకేశ్ జరుపుతున్న చర్చలపై దేశవ్యాప్తంగా పరిశ్రమ వర్గాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి. స్టీల్ దిగ్గజం ఆదిత్య మిట్టల్‌తో ఒక్క వీడియో కాన్ఫరెన్స్‌తో రూ. 1.4 లక్షల కోట్ల పెట్టుబడిని ఖరారు చేయడం, తాజాగా రిలయన్స్ పెట్టుబడులపై ఏపీ పారిశ్రామిక వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. రిలయన్స్ పెట్టుబడులతో రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,50,000 మంది ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. క్లీన్ ఎనర్జీ రంగంలో పెట్టబడులు పెట్టేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రయత్నిస్తోందని తెలుసుకున్న లోకేశ్ వారిని రాష్ట్రానికి రప్పించేందుకు ఒక మిషన్ మోడ్‌లో పనిచేశారు. ముంబైలో చర్చల తర్వాత కేవలం 30 రోజుల వ్యవధిలోనే పెట్టుబడులు కార్యరూపం దాల్చాయి. 'ఏపీ ప్రభుత్వ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు ఈ పెట్టుబడులే నిదర్శనం. అనేక ప్రోత్సాహకాలతో ఏపీ ప్రభుత్వం క్లీన్ ఎనర్జీ పాలసీని తీసుకువచ్చింది. క్లీన్ ఎనర్జీ రంగంలో పెట్టబడులు తీసుకువచ్చి, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారు. రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణ కోసం రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి.రాష్ట్రంలో రానున్న 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యాన్ని చేరుకునేందుకు ఉద్యోగాల కల్పన సబ్ కమిటీ చైర్మన్‌గా మంత్రి లోకేష్ ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నారు. లోకేష్ అమెరికా పర్యటనకు ముందు ముంబైలో రిలయన్స్ సంస్థతో జరిపిన చర్చలు ఫలవంతం అయ్యాయి. లోకేష్ కృషితో రాష్ట్రంలో రూ.65 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సిద్ధమైంది. గుజరాత్ తర్వాత రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఏపీలో మాత్రమే ఇంత పెద్ద ఎత్తున పెట్టుబడులకు సిద్ధమైంది. ఏపీలో రిలయన్స్ సంస్థ 500 అధునాతన బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతోంది. అమెరికా పర్యటనకు ముందు మంత్రి లోకేష్ ముంబయిలో పలువురు పారిశ్రామిక వేత్తలను కలిశారు. ఆ సమయంలో రిలయన్స్ చైర్మన్ ముఖేష్ అంబానీ, రిలయన్స్ క్లీన్ ఎనర్జీకి నేతృత్వం వహిస్తున్న అనంత్ అంబానీని కూడా కలిశారు.గ్రీన్ ఎనర్జీ, క్లీన్ ఎనర్జీ రంగాలకు ఏపీ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి అనంత్ అంబానీ, మంత్రి లోకేష్ నడుమ ఆనాడే అవగాహన కుదిరింది. రాష్ట్రంలో పెట్టుబడులకు పూర్తిస్థాయి రోడ్ మ్యాప్‌తో ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో అమరావతిలో ఏపీ పరిశ్రమల శాఖ, రిలయన్స్ ఇండస్ట్రీస్ మధ్య అవగాహన ఒప్పందం చేసుకోనున్నారు. ఉద్యోగాల కల్పన సబ్ కమిటీ చైర్మన్ గా మంత్రి లోకేష్ కృషితో ఇప్పటికే ఏపీలో సౌర, పవన విద్యుత్ రంగంలో 40 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు టాటా పవర్ ముందుకు వచ్చింది. రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణ కోసం ఎటువంటి హడావుడి లేకుండా చాపకింద నీరులా మంత్రి లోకేష్ చర్చలు జరుపుతున్న తీరుపై దేశవ్యాప్తంగా పరిశ్రమ వర్గాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి. స్టీల్ దిగ్గజం ఆదిత్య మిట్టల్ తో ఒక్క వీడియో కాన్ఫరెన్స్ తో 1.4 లక్షల కోట్ల పెట్టుబడిని ఖరారు చేయడం, తాజాగా రిలయన్స్ పెట్టుబడుల పై ఏపీ పరిశ్రమ వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి.రిలయన్స్ పెట్టుబడులతో రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,50,000 మంది ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ పెట్టుబడులు తీసుకువచ్చేందుకు నారా లోకేష్ పక్కా ప్రణాళిక, వ్యూహ రచన చేశారు. క్లీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రయత్నిస్తోందని తెలుసుకున్న నారా లోకేష్... వారిని రాష్ట్రానికి రప్పించేందుకు ఒక మిషన్ మోడ్ లో పనిచేశారు. ముంబయిలో చర్చల తర్వాత కేవలం 30 రోజుల వ్యవధిలోనే పెట్టుబడులు కార్యరూపం దాల్చాయి. ఏపీ ప్రభుత్వ స్పీడ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్ కు ఈ పెట్టుబడులే నిదర్శనం. అనేక ప్రోత్సాహకాల తో ఏపీ ప్రభుత్వం క్లీన్ ఎనర్జీ పాలసీని తీసుకువచ్చింది. క్లీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులు తీసుకువచ్చి, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారు.

# వారిపై అక్రమ కేసులు పెట్టొద్దు



లగిచెర్ల అరెస్టులను తీవ్రంగా ఖండించారు. ఢిల్లీ వేదికగా రైతుల అరెస్ట్‌లపై స్పందించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల మీద కేసులు పెడితే యావత్ తెలంగాణ సమాజం తిరుగుబాటు చేస్తుందని హెచ్చరించారు. ఫార్మా కంపెనీలకు అవసరమైతే వారే భూసేకరణ చేసుకుంటారు కానీ ప్రభుత్వం మధ్యలో బ్రోకర్ లాగా వ్యవహరించాల్సిన అవసరం లేదని చెప్పారు. రేవంత్‌కు ఓట్లు వేసింది బ్రోకర్ గిరి చేయడానికి, మధ్యవర్తిత్వం చేయడానికి కాదని స్పష్టం చేశారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం లగిచర్ల గ్రామంలో ఫార్మాసిటీ కోసం భూములు సేకరించాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ధ్వజమెత్తారు. దీనిని అక్కడ రైతాంగం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.

## ఫార్మా కంపెనీలకు రైతుల భూములు అప్పజెప్పే ప్రయత్నం

"మా భూములు గుంజుకోకండి, మా ఉపాధి మీద దెబ్బకొట్టకండి అని ఎన్నిసార్లు రైతులు మొరపెట్టుకున్నా వినకుండా ఫార్మా కంపెనీలకు రైతుల భూములను అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారు. దీనిని వ్యతిరేకిస్తూ ధర్నాలు చేశారు, నిరసనలు తెలిపారు. గ్రామసభలను బహిష్కరించారు. స్వయంగా ఎంపీ డీకే అరుణ ఆధ్వర్యంలో ధర్నాలు కూడా నిర్వహించారు. అయినప్పటికీ వారి మాట పెడచెవిన పెట్టిన ప్రభుత్వం భూసేకరణ కోసం సమావేశం ఏర్పాటు చేయడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని అడ్డం పెట్టుకుని కొడంగల్ చుట్టుపక్కల మండలాల్లో ఇంటర్నెట్, కరెంటు బంద్ చేసి వందల మంది పోలీసులు గ్రామాల్లో మోహరించి రైతులను అరెస్టు చేయడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. గతంలో ముచ్చర్లలో ఫార్మసిటీ కోసం రూ.8 లక్షలకు భూములు సేకరించి రూ.1 నుంచి 2 కోట్లకు ఫార్మా కంపెనీలకు గత ప్రభుత్వం అప్పజెప్పే ప్రయత్నం చేస్తే.. ఇదే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది" అని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.


## రైతుల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం..

"బీజేపీ కూడా దీనిని వ్యతిరేకించింది. అప్పుడు వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు భూములు గుంజుకుని రైతుల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వపరమైన భూములు ఇవ్వండి కానీ ప్రైవేటు వ్యక్తుల భూములు ఇవ్వొద్దని డిమాండ్ చేస్తున్నాను. రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో ఉద్యోగ కల్పన చేస్తామని చెబుతున్నారు, కానీ ఇప్పటివరకు భూములు కోల్పోయిన రైతుల కుటుంబాలకు పూర్తి నష్టపరిహారం ఇవ్వలేదు, ఇచ్చిన హామీలు అమలు కాలేదు. ఫార్మా కంపెనీలకు అవసరమైతే వారే భూసేకరణ చేసుకుంటారు కానీ ప్రభుత్వం మధ్యలో బ్రోకర్‌లాగా వ్యవహరించాల్సిన అవసరం లేదు. నీకు ఓట్లు వేసింది బ్రోకర్ గిరి చేయడానికి, మధ్యవర్తిత్వం చేయడానికి కాదు. పేదల భూములు గుంజుకొని పెద్దలకు కట్టబెట్టి ఆ భూములతో డబ్బులు సంపాదించే హక్కు ఎవరికీ లేదు. ఫార్మాసిటీ పేరిట అక్కడి ప్రాంత ప్రజానికాన్ని ఇబ్బందులు పెట్టొద్దు. ప్రజలతో కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుదాం. మేమంతా మీకు అండగా ఉంటాం" అని ఎంపీ ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు.

# లగచర్లలో ప్రభుత్వ దమనకాండ.. వారిని వెంటనే విడుదల చేయాలి

420 హామీలు అని ఎన్నికల ముందు చెప్పి.. అధికారంలోకి వచ్చాక మాట తప్పారని హరీశ్‌రావు అన్నారు. రూ.2లక్షలకు పైగా రుణం ఉన్న వాళ్లు పై డబ్బు ఎందుకు కట్టాలి.. ఆ డబ్బు చెల్లిస్తేనే రుణమాఫీ చేస్తానన్న నిబంధన ఏంటని ప్రశ్నించారు. నువ్వు చేసిన తప్పునకు రైతులకు ఎందుకు శిక్ష వేస్తున్నావని నిలదీశారు. పాక్షికంగానే రుణమాఫీ చేశారని అన్నారు. 31 రకాల కారణాలు చెప్పి సగానికి పైగా రుణమాఫీ చేయలేదని విమర్శించారు. తక్షణమే రుణమాఫీ చేసి, దేవుడి దగ్గర చెంపలు వేసుకోవాలని సూచించారు.కేసీఆర్ గురించి మాట్లాడే నైతిక హక్కు సీఎం రేవంత్ రెడ్డికి లేదని హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ ఉద్యమం లేదు.. ప్రత్యేక రాష్ట్రం లేదు.. నువ్వు సీఎం అయ్యేవాడికి కాదని స్పష్టం చేశారు. కేసీఆర్ అన్న మాటల్లో తప్పేముందని నిలదీశారు. మీ పాలనలో ప్రజలకు ఏం మేలు జరిగిందని ప్రశ్నించారు. ఈ 11 నెలల పాలనలో తెలంగాణ ప్రజలు ఏం కోల్పోయారో చ్పెడానికి సిద్ధం.. ఏం పొందారో చెప్పడానికి నువ్వు సిద్ధమా అని సవాలు విసిరారు. అప్పులు, రైతుల సమస్యలు, ఆస్పత్రులు, తాగు నీరు, సాగు నీరు, కరెంటు, విద్య, వైద్యం.. ఇలా అన్ని అంశాల్లో చర్చ చేసేందుకు సిద్ధమని స్పష్టం చేశారు.రాష్ట్రంలో 36 మంది గురుకుల విద్యార్థులు చనిపోయారని హరీశ్‌రావు తెలిపారు. కొవిడ్ సమయంలోనూ కేసీఆర్ రైతుబంధు ఇచ్చారని.. కానీ మీ పాలనలో ఇప్పటికీ రైతుబంధు పడటం లేదని అన్నారు. పోలీసులే తమ పోలీసులు కొట్టేలా చేశావని పేర్కొన్నారు. నేతన్నలు ఆత్మహత్యల పాలు చేస్తున్నావని.. అశోక్ నగర్ లో నిరుద్యోగ యువతను వీపులు పగిలేలా కొట్టారని.. దళిత బంధు కోల్పోయారని.. రైతుబంధు కోల్పోయారని.. గొర్రెలు కోల్పోయారని.. చేప పిల్లలు కోల్పోయారని.. ఉద్యోగాలు కోల్పోయారని.. ప్రభుత్వ ఉద్యోగులు డీఏ కోల్పోయారని.. శాంతిభద్రతలు కోల్పోయారని.. జర్నలిస్టులు ప్రశ్నించే హక్కు కోల్పోయారని.. తెలంగాణ ప్రజలు ప్రశాంతతను కోల్పోయారని అన్నారు. మొత్తంగా తెలంగాణ నెంబర్ 1 స్థానం కోల్పోయిందని తెలిపారు.కేసీఆర్ పాలనలో తెలంగాన నంబర్ వన్ ఉంటే.. రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్డు మీదకు వచ్చారని హరీశ్‌రావు అన్నారు. ఇప్పటికైనా పగ, ప్రతీకారం మాని సీనియర్లను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. తెలంగాణ కోసం పోరాడింది బీఆర్ఎస్ పార్టీ అని.. కేసీఆర్ వందేళ్ల అభివృద్ధి చేస్తే.. రేవంత్ ఏడాది కాకముందే రాష్ట్రాన్ని వందేళ్ల వెనక్కి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రం మీద, పరిపాలన మీద దృష్టి పెట్టాలని సూచించారు. ఇచ్చిన హామీ ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేయాలని.. రైతుబంధు డబ్బులను రైతుల ఖాతాల్లో వేయాలని డిమాండ్ చేశారు.అర్ధరాత్రి అరెస్టు చేసిన లగచర్ల వాసులను వెంటనే విడుదల చేయాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఫార్మా కంపెనీని వ్యతిరేకించిన వారిపట్ల ప్రభుత్వం అమానుషంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. 300 మంది పోలీసులతో గ్రామాన్ని ముట్టడించి.. గ్రామస్థులను అరెస్టు చేయడం దారుణమన్నారు. ఫార్మా భూసేకరణకు నిరాకరించిన వాళ్లను పోలీసులతో బెదిరించాలని చూడటం దారుణమన్నారు.అర్ధరాత్రి పోలీసులతో ప్రభుత్వ దమనకాండ నిర్వహించడం సరికాదని చెప్పారు. ప్రభత్వ తీరును ఖండిస్తున్నామన్నారు. ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోకుండా భూసేకరణ చేపట్టడం వెనుక ఉన్న రేవంత్ రెడ్డి ఉద్దేశ్యం తెలియాలన్నారు. సీఎం వ్యక్తిగత ప్రయోజనాలకోసం చేపడుతున్న భూసేకరణను తక్షణం నిలిపివేయాలని తెలిపారు. పోలీసుల అదుపులో ఉన్న గ్రామస్థులను, రైతులను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైమాజీ మంత్రి హరీష్ రావు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ. కాంగ్రెస్ వల్ల తెలంగాణ ప్రజలు ఏం కోల్పోయారో చెప్తాం.. చర్చకు వస్తావా అంటూ సవాల్ విసిరారు. రేవంత్ ఏడాది పాలనలో ప్రతి వర్గం ఎంతో నష్ట పోయిందన్నారు. "సోయి తెచ్చుకో రేవంత్ రెడ్డి.. దేవుడి మీద ఒట్టు వేసినవ్.. రుణమాఫీ చెయ్యి" అంటూ డిమాండ్ చేశారు. సన్నాలకే బోనస్ అంటూ సన్నాయి రాగాలు తీయవద్దన్నారు. వానకాలంలో రైతు భరోసా ఇవ్వలేదని... కనీసం యాసంగికి అయినా ఇస్తావా లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ లేకపోతే రేవంత్‌కు సీఎం పదవే లేదన్నారు. వ్యవసాయం, తాగు నీరు, విద్య, వైద్యం, నేతన్నల మీద చర్చకు వస్తావా అని ఛాలెంజ్ విసిరారు. "రైతులు రోడ్డెక్కారు.. విద్యార్థులు ధర్నాలు చేస్తున్నారు.. ఇదేనా నీ పాలన" అంటూ హరీష్ రావు ఫైర్ అన్నారు.అలాగే వికారాబాద్ జిల్లాలో జరిగిన ఘటనపై మాజీ మంత్రి స్పందించారు. ఈ సందర్భంగా రేవంత్ సర్కార్‌పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరు అమానుషమని ... లగచర్ల వాసులను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లగచర్ల గ్రామానికి 300 మంది పోలీసులు చేరుకొని గ్రామస్థులను అరెస్టు చేయడం దారుణమన్నారు. ఫార్మా భూ సేకరణకు నిరాకరించిన వాళ్ళను పోలీసులతో బెదిరించాలని చూడడం సరికాదన్నారు.అర్ధరాత్రి పోలీసులతో ప్రభుత్వం దమనకాండ నిర్వహించడం సరైందికాదని.. ప్రభుత్వం తీరును ఖండిస్తున్నామని, ప్రజాభిప్రాయాన్ని తీలుసుకోకుండా భూసేకరణ చేపట్టడం వెనుక ఉన్న రేవంత్ రెడ్డి ఉద్దేశ్యం తెలియాలన్నారు. ముఖ్యమంత్రి వ్యక్తిగత ప్రయోజనాల కోసం చేపడుతున్న భూసేకరణను తక్షణం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పోలీసుల అదుపులో ఉన్న గ్రామస్థులను, రైతులను తక్షణం విడుదల చేయాలని హరీష్‌రావు మరోసారి డిమాండ్ చేశారు.

# నాకు నువ్వు.. నీకు నేను..




ఉత్తర కొరియా-రష్యా మధ్య స్నేహం మరింత బలపడుతోంది. శత్రుదేశం నుంచి దాడి జరిగితే ఈ రెండు ఒకదానికొకటి సహకరించుకునేలా రక్షణ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి.జూన్‌లోనే దీనిపై సంతకాలు జరిగాయని ఉత్తరకొరియా మీడియా తాజాగా వెల్లడించింది. ఉక్రెయిన్ యుద్ధం, కొరియా ద్వీపకల్పంలో అమెరికా మిత్రపక్షాల మధ్య పెరుగుతోన్న సైనిక భాగస్వామ్యంతో కిమ్, పుతిన్ ప్రభుత్వాలు మరింత దగ్గరవుతున్నాయి. ఈ రెండు దేశాల స్నేహం పాశ్చాత్య దేశాలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.ఇప్పటికే ఉక్రెయిన్‌తో యుద్ధం చేస్తోన్న రష్యాకు సహకరించేందుకు ఉ.కొరియా వేలాదిమంది తన సైనికులను పంపిందని కథనాలు వెలువడ్డాయి. దాదాపు 11వేల మంది కిమ్ సైనికులు తూర్పు రష్యాలో శిక్షణ పొందుతున్నారని ఉక్రెయిన్ వర్గాలు ఇటీవల పేర్కొన్నాయి. శిక్షణ అనంతరం (నవంబరు మొదటి వారంలో) వీరు కదన రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది.

## వివేక్ రామస్వామికి విదేశాంగశాఖ లేనట్టేనా..?

ఈ ఏడాది రష్యాలో కిమ్.. ఉత్తర కొరియాలో పుతిన్ పర్యటించిన సంగతి తెలిసిందే. 24ఏళ్లలో తొలిసారిగా ఉత్తర కొరియాలో రష్యా అధ్యక్షుడు పర్యటించారు. ఆ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ.. ఉత్తర కొరియాతో సైనిక-సాంకేతిక సహకారాన్ని అభివృద్ధి చేసుకొనే అంశాన్ని తోసిపుచ్చలేమన్నారు. భద్రత, అంతర్జాతీయ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించామని చెప్పారు. ఇదిలాఉంటే.. ఉక్రెయిన్- రష్యా యుద్ధంలో ఉత్తర కొరియా జోక్యం చేసుకోవడం సమంజసం కాదని.. ఈ చర్య ఉన్న పరిస్థితిని మరింత తీవ్రతరం చేయడమేనని నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే గతంలో ఆందోళన వ్యక్తంచేశారు.ఒకవేళ ఉత్తర కొరియా సైనికులు ఉక్రెయిన్ యుద్ధంలోకి చొరబడితే.. కచ్చితంగా వాళ్లు కూడా లక్ష్యాలుగా మారతారని అమెరికా హెచ్చరించింది. తమతో జరిగిన పోరాటంలో పాల్గొన్న కిమ్ సైన్యం కీవ్ దళాల చేతుల్లో మరణించినట్లు ఇటీవల జెలెన్‌స్కీ వెల్లడించారు. తాము కఠినచర్యలు తీసుకోకపోతే అక్కడ మరిన్ని బలగాలు మోహరించే అవకాశం ఉందన్నారు. అయితే ఎంతమంది సైనికులు మృతి చెందారన్న దానిపై స్పష్టత లేదన్నారు.

# పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధింపు



పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాయని అన్నారు.మణిపూర్‌లోని జిరిబామ్ జిల్లాలో భద్రతా బలగాలు జరిపిన ఎదురు కాల్పుల్లో 11 మంది సాయుధ గ్రూపు సభ్యులు మరణించిన సంగతి తెలిసిందే.ఈ ఘటన తర్వాత, ఇంఫాల్ లోయలోని పలు ప్రాంతాల్లో హింసాకాండ చెలరేగిందని, ఇరు వర్గాలకు చెందిన సాయుధ సమూహాలు ఎదురుకాల్పులకు పాల్పడ్డాయని పోలీసులు తెలిపారు. సోమవారం సాయంత్రం ఇంఫాల్ పశ్చిమ , ఇంఫాల్ తూర్పు జిల్లాల్లోని వివిధ గ్రామాల నుండి హింసాత్మక ఘర్షణలు నమోదయ్యాయని అన్నారు. దీంతో ఈ ప్రాంతంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిషేధాజ్ఞలు విధించినట్లు జిల్లా యంత్రాంగం తెలిపింది. అదే సమయంలో తప్పిపోయిన వ్యక్తుల జాడ కోసం ఆపరేషన్ ప్రారంభించినట్లు పేర్కొంది.ఎన్‌కౌంటర్‌లో మరణించినవారంతా కుకీ తెగకు చెందినవారని స్థానిక మీడియా వెల్లడించింది. కుకీల హత్యకు నిరసనగా కొండిప్రాంతాల్లోని ఆ తెగ మెజారిటీగా ఉండే ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 5.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు బంద్‌కు పిలుపునిచ్చింది.

అఖండ భూమి

బుధవారం 13-11-2024

## ప్రభుత్వ వైద్యశాలలో బెంచీలు లేక రోగుల ఇబ్బందులు






**వెల్దుర్తి నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** వెల్దుర్తి ప్రభుత్వ వైద్యశాల 30 పడకల ఆసుపత్రి నందు రోగులకు బెంచీలు లేక ఇబ్బందులు పడుతున్న వైనం మంగళవారం చోటు చేసుకుంది. ప్రభుత్వ వైద్యశాల నందు వైద్య సేవలు చేయించుకునేందుకు వచ్చిన రోగులు, గర్భవతులు, బాలింతలు, కూర్చోవడానికి బెంచీలు, కుర్చీలు లేక ఇబ్బందులు పడుతున్నారు. డాక్టర్ దగ్గరికి వచ్చి చూయించుకునే ముందు క్యూ లైన్ నిలిచి ఉండలేక ఇబ్బందులకు గురవుతున్నారు. డాక్టర్ల దగ్గర క్యూ లైన్ నిలిచి ఉన్న స్థానంలో, రక్త పరీక్షల నమూనా వార్డు నందు బెంచీలు, కుర్చీలు వేయించి రోగుల ఇబ్బందులు తొలగించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అనారోగ్యంతో వచ్చిన రోగులకు నిలిచి ఉండే శక్తి లేక క్రింద కూర్చొని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏది ఏమైనా రోగులకు బెంచీలు కుర్చీలు వేసి రోగుల అవస్థలను తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వ వైద్యశాల యాజమాన్యంపై ఉందని ప్రజా సంఘాల నాయకులు తెలుపుతున్నారు.

## జోడూరు ఉపాధ్యాయుడిపై ప్రాజెక్ట్ అధికారి చర్యలు తీసుకోవాలని డిమాండ్




**అల్లూరి జిల్లా డుంబ్రిగుడ నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** పాడేరు మండలంలోని వంట్లమామిడి పంచాయతీ జోడూరు పాఠశాల ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు పాలికి లక్కు మంగళవారం డిమాండ్ చేశారు. జోడూరు గ్రామంలో ఉన్న పాఠశాలకు ఉన్నతాధికారులు డెప్యూటేషన్ పై ఉపాధ్యాయుడిని నియమించారని తెలిపారు. అయితే ఇప్పటి వరకు ఉపాధ్యాయుడు విధులకు హాజరు కాలేదని,దీంతో గిరిజన పిల్లలువిద్యకు దూరం అవుతున్నారని, అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## గ్రామ పంచాయతీల డెవలప్మెంట్ పై అధికారులకు శిక్షణ

ఎంపీడీవో ఎస్.కె వీ ప్రసాద్




**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** గ్రామ పంచాయతీ పరిధిలో గల గ్రామాల్లోఅభివృద్ధి పనులపై పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు ,సీఈఓలు, వివిలుకు శిక్షణ నిర్వహించడం జరిగిందని మండల అభివృద్ధి అధికారి ఎస్ కె వి ప్రసాద్ తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో ఎఫ్ కెవి ప్రసాద్ మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందేందుకు పక్కాగా ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. గ్రామాల్లో చేపట్టబోయే అభివృద్ధి పనులను అందరి సమక్షంలో చర్చించి నిర్ణయించాలని ఆయన సూచించారు. బడ్జెట్లో కేటాయించిన నిధులతో ఏ పనులు కు ఎంత పర్సంటేజ్ కేటాయించాలో తెలియజేశామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రాంబాబు ఏటిడబ్ల్యూ క్రాంతి కుమార్ ఐసిడిఎస్ పిఓ విజయ కుమారి, ఎస్ఎంఐ జెఈ రామకృష్ణ ఆర్డబ్ల్యూఎస్, ట్రైబల్ వెల్ఫేర్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు అలాగే వెలుగు ఏపిఎమ్, ఎన్.ఆర్.ఇ.జి. ఎస్ ఏపీఓ తదితరులు పాల్గొన్నారు.



## ఉల్లాసంగా కోరమాండల్ వన సమారాధన



**కాకినాడ జిల్లా నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** స్థానిక అచ్చంపేట జంక్షన్ నన్నయ యూనివర్సిటీ ప్రాంగణంలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో వన సమారాధన కార్యక్రమం ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక కర్మాగార ముఖ్య అధికారి సిహెచ్. శ్రీనివాసరావు మాట్లాడుతూ పచ్చని చెట్లు, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఫ్యాక్టరీ అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులతో కలసి విందు స్వీకరించడంతోపాటు ఆట, పాట, కబుర్లతో ఈ వన సమారాధన చక్కటి వేదికగా రూపొందింది అని అన్నారు. ఇటువంటి వన సమారాధనలు జీవితాంతం తీపి గుర్తులుగా ఉంటాయని అన్నారు. అధికారులకు, సిబ్బందికి ఇటువంటి వన సమారాధనలు ఆటవిడుపుగా ఉండటంతో పాటు కుటుంబ సభ్యుల మధ్య స్నేహ సౌభ్రాతృత్వం మరింత పటిష్టంగా ఉంటుందని శ్రీనివాసరావు తెలిపారు . ఈ సందర్భంగా పేద మహిళల ఆర్థిక అభివృద్ధికి కుట్టు మిషన్లు, అంగన్వాడీ కేంద్రాలకు సీలింగ్ ఫ్యాన్లు, బాలుడి వైద్య చికిత్స నిమిత్తం 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ పద్మనాభం, మహిళా సంక్షేమ సంఘ అధ్యక్షురాలు వెంకట దుర్గావతి, కార్యదర్శి మల్లీశ్వరి, కోశాధికారి శ్రీదేవి, సభ్యులు లక్ష్మీ సృజన, మోహిని కుమారి , లక్ష్మి ప్రభ, రత్నం, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు పోస్టల్ ఇన్సూరెన్స్ పాలసీలుకల్పించిన గొంతిన సురేష్


అభినందనలు తెలిపిన ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్....

**శంఖవరం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,లంపకలోవ సొసైటీ మాజీ అధ్యక్షుడు గొంతిన సురేష్ పోస్టు ఆఫీస్ నందు లభించే బజాజ్ యాక్సిడెంటల్ హెల్త్ ఇన్సూరెన్స్ కు రుసుము చెల్లించి జర్నలిస్టుల పట్ల తన ఔదార్యాన్ని చాటుకున్నారు.సుమారు 65 మంది జర్నలిస్టులకు గొంతిన సురేష్ ఇన్సూరెన్స్ రుసుము చెల్లించారు.ఈ సందర్భంగా గొంతిన సురేష్ మాట్లాడుతూ ప్రజల యొక్క సమస్యలని లేవనెత్తి పరిష్కారం చేసే దిశగా కృషి చేస్తూ,నిత్యం ఎంతో ఒత్తిడి జీవితం అనుభవించి ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ,ప్రజా సమస్యలను,పాలకుల తప్పులను ఎత్తి చూపి సమాజ అభ్యుదయానికి జర్నలిస్టులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.జర్నలిస్టులకు తన వంతుగా ప్రమాద సమయంలో వారి కుటుంబాలకు భరోసా కల్పించేలా పోస్టల్ ఇన్సూరెన్స్ అందించేందుకు నిర్ణయం తీసుకున్నానని ఆయన తెలిపారు.జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ సదుపాయయం కల్పించిన గొంతిన సురేష్ కి ప్రత్తిపాడు నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు ఘన సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు.


# గంజాయి సాగు నేరం

### సాగు చేసిన 18 మంది అరెస్టు.




**జి. మాడుగుల నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** గంజాయి సాగు చెయ్యడం చట్ట రీత్యా నేరమని, వాటి జోలికి ఎవ్వరూ వెళ్లవద్దని జి మాడుగుల ఇంచార్జీ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ సన్యాసి నాయుడు అన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని సొలబం పంచాయతీ దేగల రాయి గ్రామంలో సుమారు ఐదు ఎకరాలలో గంజాయి సాగు చేస్తున్న 18 మంది పై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపించారు. జి.మాడుగుల మండలంలో పోలీసు, రెవిన్యూ, అటవీ శాఖల ఆధ్వర్యంలో దేగలరాయి గ్రామ పరిసరాలన్నీ తనిఖీ చేయగా 20 ప్రదేశాలలో గంజాయి తోటలను గుర్తించమన్నారు. ఆ 20 ప్లేసులలో కలిపి సుమారు 05 ఎకరాలుగా గుర్తించామని,అలాగే సుమారు 1000 గంజాయి మొక్కలు గా వాటిని అంచనా వేసామన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సదరు గంజాయి మొక్కలను ధ్వంసం చేసి పెట్రోల్ పోసి దహనం చేశామన్నారు. సదరు గంజాయి మొక్కలు గల స్థలాలకు అలాగే నరికిన దానికి, కాల్చివేసిన దానికి మొత్తం అంతా కూడా మధ్యవర్తుల సమక్షంలో వీడియోగ్రఫీ ఫోటోగ్రఫీ చేయడం ద్వారా చిత్రీకరించమన్నారు. తదుపరి విచారణలో సదరు గంజాయి మొక్కలు పండిస్తున్న వ్యక్తుల గురించి ఎంక్వైరీ చేసి వారి యొక్క వివరాలు తెలుసుకొని సుమారు 5 ఎకరాల్లో 20 ప్లేసులలో లో గంజాయి సాగు చేస్తున్న వ్యక్తులు మొత్తంగా 18 మందిగా, అదే గ్రామానికి చెందిన వారిగా గుర్తించామన్నారు. సదరు విషయంపై జిమాడుగుల పోలీస్ స్టేషన్ లో %చీణూ% చట్టం క్రింద, అటవీ చట్టం క్రింద క్రైమ్ నెంబర్ 50/24 గా కేసు నమోదు చేసి గంజాయి పండించిన 18 మంది ముద్దాయిలను అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి, కోర్టుకు తరలించామని ఆయన తెలిపారు. దయచేసి గంజాయి జోలికి ఎవరూ పోవద్దని గంజాయి ఊబిలో పడి తమరు యొక్క బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని మీడియా ద్వారా గిరిజనులకు సూచిస్తున్నమని ఆయన అన్నారు.. అలాగే అసాంఘిక కార్యక్రమాలు ఏమైనా తమ గ్రామంలో గుర్తించినట్లయితే సదరు విషయాన్ని నేరుగా పోలీసు వారికి తెలియజేయవలసిందిగా కోరుచున్నమన్నారు. అటువంటి సమాచారం ఇచ్చిన వ్యక్తి యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడునని,అలాగే తగిన బహుమతి కూడా ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు. సమాజ అభివృద్ధికి మీ వంతు సాయం పోలీస్ వారికి అందిస్తారని ఆశిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై షణ్ముఖ రావు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అపార్ ఐడి పూర్తి చేయుటకు మరికొన్ని ముఖ్య సూచనలు




**అల్లూరి జిల్లా. డుంబ్రిగుడ నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** తల్లిదండ్రుల కాన్సెంట్ ఫామ్ కచ్చితంగా పాఠశాలలో ఉండాలని, కాన్సెంట్ ఫామ్ లేకుండా ఏ ఒక్క ఆధార్ నెంబర్ను ఎవరూ కూడా ఉపయోగించడానికి లేదని ఇది ఆధార్ నియమ నిబంధనలకు విరుద్ధమని, చట్టపరమైన చర్యల తీసుకునే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రుల అంగీ కార పత్రాన్ని పాఠశాల ఉపాధ్యాయులు సేకరించాలని కమిషనర్ అపార్ ఐడి పూర్తి చేయుటకు మార్పులు చేర్పుల కొరకు ఇచ్చిన సర్కులర్ ప్రకారం పాఠశాల రికార్డు నందు మార్పుల కొరకు ఒక క్రమ పద్ధతిని పాటించాలని మార్పు చేయదలచిన పేరు కొరకు తల్లిదండ్రుల అఫిడవిట్ నోటరీ చేయబడి తీసుకోవాలని మరియు తల్లిదండ్రుల నుండి పేరు మార్పు కొరకు దరఖాస్తులు తీసుకోవాలని డేట్ అఫ్ బర్త్ మార్పు కొరకు బర్త్ రిజిస్టర్ సర్టిఫికెట్ తల్లిదండ్రుల నోటరీ చేయబడిన అఫిడవిట్, తల్లిదండ్రులు %ణాదీ% మార్పు కొరకు కోరే దరఖాస్తు ఉండాలని,మార్పు చేయుచున్న పేరు, డేట్ అఫ్ బర్త్ అడ్మిషన్ రిజిస్టర్ నందు కొట్టివేయకుండా, కేవలం రౌండ్ చేసి, వాటి పక్కన కొత్తగా మార్పు చేయుచున్న వాటిని నమోదు చేయాలని, కొట్టివేతలు, వైట్ ఫ్లూయిడ్ వాడవద్దని, పాఠశాల రికార్డు నందు మార్పులు చేర్పులు చేయుటకు మార్చి 31,2025 వరకు మాత్రమే అవకాశం ఉన్నందున ఈ సదవకాశాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని, ప్రధానోపాధ్యాయులు మార్పు చేసిన విద్యార్థుల పేరు, పాత మార్పు కొత్త మార్పు ఒక పట్టిక రూపంలో తెలియజేస్తూ అడ్మిషన్ రిజిస్టర్ నందు ఉంచాలని,విద్యార్థులు మార్పు కొరకు ఇచ్చిన పత్రాలను వారి అడ్మిషన్ ఫారంతో జత పరచాలని భవిష్యత్తు నందు ఈ మార్పులపై ఎటువంటి సమస్యలు ఎదుర్కోకుండా తగు జాగ్రత్తలు/ చర్యలు తీసుకుని మాత్రమే మార్పులు చేయాలని అపార్ ఐడి అధికారులు ఆదేశించారు.

## మంత్రి గుమ్మడి సంధ్యారాణి ని మర్యాదపూర్వకంగా కలిసిన సివేరి దొన్ను దొర



**అల్లూరి జిల్లా. డుంబ్రిగుడ. నవంబర్ 12.(అఖండ భూమి):** ఆంధ్రప్రదేశ్ గిరిజన శిశు సంక్షేమ శాఖ మాత్యులు గుమ్మడి సంధ్యారాణిని ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ )విజయనగరం రీజనల్ బోర్డ్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి సివేరి దొన్నుదొర మంగళవారం ఉదయం అమరావతిలోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనకు ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం రీజనల్ బోర్డు చైర్మన్ గా నియమించేందుకు సహకారం అందించిన గుమ్మడి సంధ్యారాణికి ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయబోమని విజయనగరం రీజనల్ పరిధిలో ఆర్టీసీని మరింత లాభదాయకంగా మార్చే కార్యక్రమాలను తీసుకొస్తామని దొన్నుదొర తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసు బాబు డుంబ్రిగూడ మాజీ ఎంపీపీ దన్నేరావు, పెదలబుడు వైస్ ఎంపీపీ పాడి చందు నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మహిళ ఏజీపీగా బాధ్యతలు స్వీకరించడం గర్వకారణం



**ఆలమూరు నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** ఆలమూరు జూనియర్ సివిల్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా (ఏజీపీ) బాధ్యతలు స్వీకరించిన లాయర్ విద్యా ప్రసన్నను కొత్తపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన పలువురు దళిత నాయకులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. విద్యా ప్రసన్న దంపతులకు దుశ్శాలువా కప్పి సత్కరించారు. అతి చిన్నవయసులోనే ఏజీపీగా బాధ్యతలు స్వీకరించడం పట్ల గర్వకారణం ఉందని వారు సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో నల్లా వెంకటరమణ, కోనాల అంబేద్కర్, బహదూర్, పాలంగి రవిచంద్ర, సాలి సత్యనారాయణ, రాజశేఖర్, నెల్లి చిన్న, దిడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమాల్లోని వృద్ధులకు అండగా నిలవాలి




**డోన్ ప్రతినిధి నవంబర్ 12 (అఖండ భూమి) :** స్ఫూర్తి సేవా సమితి. డోన్ నంద్యాల జిల్లా సొంతవారి ప్రేమకు దూరమై వృద్ధాశ్రమాల్లో, అనాథ ఆశ్రమాల్లో తల దాచుకుంటున్న వృద్ధులకు నేటి తరం యువత అండగా నిలవాలని, సేవ అనేది ఆత్మ సంతృప్తిని ఇచ్చే ఉత్తమ మార్గమని స్ఫూర్తి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు స్ఫూర్తి మధు అన్నారు. చలి కాలాన్ని దృష్టిలో వుంచుకొని స్థానిక సంస్థ ఆధ్వర్యంలో పద్మావతి వృద్ధాశ్రమం, ఓబులాపురం శ్రీ కాశీనాయన సేవాశ్రమం ఆశ్రమాల్లో చలికి ఇబ్బంది పడుతున్న వృద్ధులకు చలి కోట్లు అందించారు. ఈ చలి కోట్ల పంపిణీకి సాయం అందించిన అజ్ఞాత దాతకు స్ఫూర్తి సభ్యులు, వృద్ధులు ధన్యవాదములు తెలిపారు. సేవ చేయడం అనేది మంచి మార్గమని, ప్రతి ఒక్కరు సేవా మార్గంలో నడవాలని స్ఫూర్తి బృందం సభ్యులు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు భాస్కర్, మారెళ్ల వాసు, హుమయున్, మోహన్ రెడ్డి, లలిత హోటల్ శివ, సాయి, రాజా హర్షవర్ధన్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## 'అభయ'తో మహిళలకు భద్రత



ఎస్ఐ చౌడయ్య

**యర్రగొండపాలెం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** మండలంలో మహిళలు, చిన్నారులు, విద్యార్థినుల రక్షణకు పోలీస్ శాఖ ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు ఎస్ఐ పి.చౌడయ్య తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గతంలో దిశ యాప్, దిశ పోలీస్ స్టేషన్ తరహాలోనే నేడు అభయ యాప్ను రూపొందించి, పక్కాగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ చొరవ, ప్రత్యేక శ్రద్ధతో మహిళల భద్రతకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ఇటీవల కాలంలో మహిళలు, విద్యార్థినులు, చిన్నారులపై అఘాయిత్యాలు, ఆకతాయిల వేధింపులు పెరిగిపోతోన్న తరుణంలో అభయ అండగా నిలుస్తోందన్నారు. మహిళలు, విద్యార్థినులకు ఆపద వస్తే అభయ్ యాప్ లేదా డయల్ 112కు ఫోన్ చేస్తే 10 నిమిషాల్లోనే బాధితులకు రక్షణగా నిలిచేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్టవేసేందుకు, మహిళల్లో ధైర్యాన్ని నింపేందుకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ముఖ్యంగా బస్టాండ్, కళాశాలలు, పాఠశాలలు, రద్దీ ప్రాంతాల్లో మహిళలకు రక్షణగా నిలుస్తున్నట్లు తెలిపారు. మహిళలపై నేరాలకు పాల్పడితే సహించబోమని హెచ్చరించారు. ఆకతాయిలు ఎవరైనా వేధింపులకు గురిచేసినట్లు ఫిర్యాదు చేస్తే సంబంధిత వ్యక్తులపై కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# గత 25 సంవత్సరాలుగా ఎస్టీ బోగస్ కుల ధృవీకరణ పత్రంతో లబ్ధి పొందిన గీదా కోదండ రామయ్య

### రామయ్య పై ప్రభుత్వం చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

### గిరిజన సంఘాల జేఏసీ చైర్మన్ పాయం సత్యనారాయణ



**చర్ల, నవంబర్ నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి జిల్లా చర్ల మండల కేంద్రం భద్రాద్రి డిగ్రీ కళాశాలలో మంగళవారం ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ జేఏసీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జాక్ చైర్మన్ పాయం సత్యనారాయణ మాట్లాడుతూ...చర్ల మండల కేంద్రానికి చెందిన గీదా కోదండ రామయ్య 1988 సంవత్సరంలో స్కూల్ రికార్డును తారుమారు చేసి ఎస్ టి గా నమోదు చేయించి మూడుసార్లు సర్పంచ్ గా పోటీ చేసి గెలిచి మరియు రెండుసార్లు ఎంపీపీగా ఎన్నికై ప్రభుత్వాలను మోసం చేస్తూ పదవిని అడ్డుపెట్టుకొని అనేక రాజకీయ పదవులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి పొందుతూ రాజా లాగా రాజభోగాలు అనుభవించిన సదరు వ్యక్తిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.షెడ్యూల్ ప్రాంతాలలో విచ్చలవిడిగా రెవెన్యూ అధికారులు కొంతమంది గిరిజ నేతరులకు ఎస్టీ బోగస్ సర్టిఫికెట్లు మంజూరు చేస్తున్నారని అన్నారు.హెల్త్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్లో కూడా బోగస్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు అనుభవిస్తున్న వారు పై కూడా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయక పోడు సేవా సమితి సంఘం రాష్ట్ర కార్యదర్శి పున్నం రామకృష్ణ, సీనియర్ ఆదివాసి నాయకులు మాజీ ఎంపీపీ గొంది ముయ్యన్న, సీనియర్ ఆదివాసి కుల పెద్ద సున్నం సుబ్బయ్య, తుడుందెబ్బ డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాటి లక్ష్మణరావు,ఆదివాసి గిరిజన విద్యార్థి జేఏసీ రాష్ట్ర నాయకులు ఈర్ప ప్రకాష్,నీలం రమణయ్య, పూజారి ఆదినారాయణ కుల పెద్ద పూజారి కొండబాబు,జిఎస్ పి వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్,గొంది లీలా ప్రసాద్,యాకన బ్రోరసింహారావు,పాయం సన్యాసి,తోలం రామకృష్ణ, ఇర్ప శరత్,కోరం బిట్టు, కణితి భానుప్రకష్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబుతో కలిసి పనిచేయడం నా అదృష్టం



**నాయకులను తీర్చిదిద్దే ఫ్యాక్టరీ సీఎం**

**మీటనొక్కడమే పరిపాలన కాదు**

**వర్క్ షాప్ లో చాలా విషయాలు నేర్చుకున్నాం**

**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్**

అమలాపురం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్): ఆంధ్ర రాష్ట్ర రథసారథి, ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు పాలన మార్క్ ఈ బడ్జెట్లో సుస్పష్టంగా కనిపించిందని,కూటమి సర్కా ర్ ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ చూస్తే ప్రతి ఒక్కరికి ఈ విష యం అర్థమవుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు.అసెంబ్లీ సమావేశాల రెండో రోజైన మంగళవారం స్పీకర్ అయ్యన్న పాత్రుడు,సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వ హించిన వర్క్ షాప్ లో మంత్రి సుభాష్ పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా మంత్రి సుభాష్ మాట్లా డుతూ 2024-25 బడ్జెట్ పట్ల అన్ని వర్గాల ప్రజల్లో ఆనందం వెల్లి విరుస్తుందని,అభివృద్ధి, సంక్షేమం కలబోతగా బడ్జెట్ ఉందని అన్ని వర్గాల ప్రజలు, అన్ని రంగాలకు సమాన ప్రాధా న్యత ఇస్తూ పెద్ద పీట వేశారని సుభాష్ పేర్కొన్నారు.రాష్ట్ర బడ్జెట్లో సమతుల్యత పాటిం చడం ద్వారా అన్ని వర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వానికి' జై' కొడుతున్నారని,ఇది మంచి శుభ పరిణామన్నారు.రాష్ట్ర భవిష్యత్తును స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఈ బడ్జెట్ రూపకల్ప న చేశారని మేధావులు విశ్లేషి స్తున్నారని,సామాన్య, మధ్యత రగతి ప్రజల నుంచి, విద్యావం తుల వరకు బడ్జెట్ కేటాయిం పులపై సీఎం చంద్రబాబు నాయుడు సుదీర్ఘ అనుభవం స్పష్టంగా కనిపిస్తుందని మంత్రి సుభాష్ తెలిపారు. నాడు ఒక్కో కుటుంబంలో ఒక ఉద్యో గి ఉండాలనే నినాదం నుంచి ఇప్పుడు ఒక్కో కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త ను తయా రు చేయాలనే నినాదం,దృఢ సంకల్పంతో ప్రభుత్వం వడివడి గా ముందుకు అడుగులు వేస్తుందని అన్నారు.రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు,అవకాశాల కల్ప న, సంపద సృష్టి, మౌలిక సదు పాయాలు, సహజ వనరులు, మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయని, ఈ వనరులను, రాష్ట్రానికి వచ్చే పెట్టుబడుల ను,అవకాశాలను సక్రమంగా వినియోగించుకుంటే భావిత రాలుకు ఒక స్వర్ణ యుగమే అని మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ చీకటి పాలనను అధిగమించి ప్రగతి పునః ప్రారంభనికి ఇది తొలి మెట్టుగా చెప్పుకోవచ్చు అన్నా రు.గత జగన్ ప్రభుత్వం బటన్ నొక్కుడు కార్యక్రమం తప్ప అభివృద్ధి వైపు కన్నెత్తి చూడ లేదని విమర్శించారు.లోప భూయిష్ట ఎక్సైజ్,ఇసుక విధానాలు,సహజ వనరుల దోపిడీ, అరాచక కార్యక్రమా లతో రాష్ట్ర ఆదాయానికి భారీగా గండి కొట్టారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల నిధులు దారి మళ్లించి రాష్ట్ర భవిష్యత్తు ఆదాయాన్ని గణ నీయంగా తగ్గించారని ఆందోళ న వ్యక్తం చేశారు.స్థానిక సంస్థ ల నిధులు సైతం దారి మళ్ళిం చి,ముఖ్యమైన ప్రాజెక్టులు సైతం గాలికి వదిలేసారు అన్నా రు. ఎస్సీ, బీసీ కార్పొరేషన్ల నిధులు దారి మళ్ళించి వారి పురోభివృద్ధికి ఆటంకం కలిగిం చారన్నారు.ఉమ్మడి రాష్ట్ర సీఎంగా చంద్రబాబు నాయుడు హైదరాబాదును తీర్చి దిద్దిన తీరు వర్ణనాతీతంగా మంత్రి అభివర్ణించారు.అంతకుమించి ప్రస్తుతం ఊహకు అందని రీతి లో ఐదు కోట్ల ఆంధ్రుల కలల సౌధం,రాజధాని అమరావతి ని తీర్చిదిద్దుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.ముఖ్యంగా బడ్జె ట్లో అన్నదాతకు అగ్ర తాంబూ లం వేసి వ్యవసాయ రంగానికి ఊపిరి పోసారన్నారు.విద్యా, వైద్య రంగాలకు భారీ కేటాయిం పులు చేశారన్నారు.అలాగే పరిశ్రమలు,వాణిజ్య రంగానికి రూ.3,127 కోట్లు కేటాయించ డం పట్ల మంత్రి సుభాష్ సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు చెప్పారు. 2024 -25 బడ్జెట్లో యువతకు ఉపాధి అవకాశా లు మెండుగా ఉంటాయని అన్నారు. ఎన్నికల హామీలైన సూపర్ సిక్స్ అమలుకు భారీ గా నిధులు కేటాయించడం పట్ల కూటమి ప్రభుత్వంపై ప్రజలకు అపారమైన నమ్మకం కలిగిందన్నారు.గ్రేట్ విజనరీ, అభివృద్ధి ప్రదాత సీఎం చంద్ర బాబు మంత్రివర్గంలో తాను పనిచేయడం ఎంతో ఆత్మసం తృప్తి కలిగిస్తుందన్నారు. రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్ గా తీర్చిదిద్ది పూర్వ వైభవం తీసు కొచ్చేందుకు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారన్నా రు.బీసీల అభివృద్ధి, సంక్షేమా నికి రూ.39 వేల కోట్లు కేటా యించి బీసీల పట్ల సీఎం కున్న ప్రేమను చాటి చెప్పారన్నారు. త్వరలోనే బీసీల రక్షణ చట్టం కూడా రూపుదిద్దుకుంటుంద న్నారు.రాష్ట్రంలోని బిసి స్టడీ సర్కిల్స్ ఆధ్వర్యంలో డీఎస్సీ కు సన్నద్ధమయ్యే నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ అందించి వారికి ఉద్యోగ అవకాశాలు పొందేందుకు అవకాశం కల్పించారన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందిం చేలా సీఎం చంద్రబాబు తీసు కుంటున్న నిర్ణయాలు అమోఘ మని మంత్రి సుభాష్ కొనియా డారు.రానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పనయే ధ్యేయంగా సాగుతున్న కృషి లో భాగంగా రూ. 65 వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు రిలయన్స్ సంస్థ ముందుకు వచ్చిందని, టాటా స్టీల్ సంస్థ 1.4 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావ డం కూడా శుభపరిణామం అన్నారు.ఇప్పటికే ఏపీలో సౌర, పవన విద్యుత్ రంగం లో 40వేల కోట్లు పెట్టుబడు లు పెట్టేందుకు టాటా పవర్ ముందుకు రావటం పట్ల మంత్రి సుభాష్ ఆనందం వ్యక్తం చేశారు.నవ్యాంధ్ర ప్రదేశ్ రూపకల్పనలో సీఎం చంద్రబాబుతో కలిసి ముందుకు సాగుతామని, కూటమి ప్రభుత్వంపై ప్రజా దీవెనలు ఇలాగే నిరంతరం కొనసాగించాలని మంత్రి: సుభాష్ ప్రజలను కోరారు.

# ఇసుక టెండర్లు రెడీ..



కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్.

**అమలాపురం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** కోనసీమ జిల్లాలోని 12 ఇసుక రీచ్ ల నందు మ్యాన్యువల్ గా ఇసుక తవ్వకాలు వాహనాల లో లోడింగ్,స్టాక్ పాయింట్ల వరకు రవాణా, స్టాక్ పాయింట్ల వద్ద వాహనాలలో ఇసుకను లోడ్ చేయడానికి చార్జీల వసూ ళ్ల నిమిత్తం పిలిచిన సీల్డ్ టెండ ర్ల టెక్నికల్ బిడ్ లను పూర్తి పారదర్శకతతో 12 కంపెనీలు సమర్పించిన ధ్రువ పత్రాలు, టర్నోవర్ కంపెనీల ప్రామాణి కతను ఐదు లీగల్ అంశాల అర్హతలను క్షుణ్ణంగా ధ్రువీకరిం చి నిర్దేశిత ప్రొఫార్మాలో సమ ర్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని ఇసుక టెండర్ల బిడ్లు ధ్రువీకరణ కమి టీతో సమావేశమై టెక్నికల్ బిడ్స్ ధ్రువీకరణ పై సమీక్షించా రు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో12 ఇసుక రీచుల నందు 2025 సంవత్సరం మార్చి 14 వరకు ఇసుక రీచులలో ఇసుకను మా న్యువల్ గా తీసి స్టాక్ పాయిం ట్ల వద్దకు రవాణా,తిరిగి స్టాక్ పాయింట్ల వద్ద వాహనాలలో లోడు చేసేందుకై సమర్పించిన సీల్డ్ టెండర్ల టెక్నికల్ బిడ్లను అన్ని పారామీటర్ల లో ధ్రువీక రించి సాంకేతికంగా,కంపెనీ పరంగా అర్హత సాధించిన వారి ఫైనాన్షియల్ బిడ్ లను ఇవ్వ డం జరుగుతుందన్నారు సీల్డ్ టెండర్లు సమర్పించిన కంపెనీ లు చివరి మూడు ఆర్థిక సంవ త్సరాలలో సాధించిన టర్నోవ ర్ నివేదికలను క్షుణ్ణంగా ధ్రువీ కరించాలన్నారు.సాంకేతిక బిడ్ లో భాగంగా టెండర్ డాక్యు మెంట్ కు సంబంధించి దరఖా స్తుదారుని టెక్నికల్ క్యాపబులి టీ, రిజిస్టర్ అయిన కంపెనీ/భాగస్వామ్యం లేదా సొసైటీ, నోటరైజేషన్,పవర్ ఆఫ్ పట్టా లు, గతంలో నిర్వహించిన మైనింగ్ ఆపరేషన్ అనుభవా లు, బిడ్డరు నెట్వర్క్ ఈఎస్ఐ రిజిస్ట్రేషన్,ప్రావిడెంట్ ఫండ్ కలిగి ఉండడం,గతంలో గను లు భూగర్భ సివిల్ పనుల నిర్వహణ చేసి ఉన్నది లేనిది ధ్రువీకరించాలన్నారు.గతంలో కంపెనీలు నిర్వహించిన పనుల కు సంబంధించి ఎటువంటి రిమార్కులు లేకుండా ఉన్నది లేనిది వాస్తవ నిజాయితీని ఖచ్చితత్వంతో ధ్రువీకరించాల ని కమిటీ సభ్యులకు స్పష్టం చేశారు.సాంకేతికంగా అర్హత సాధించి అతి తక్కువగా ధర లు కోట్ చేసిన వారికి రీచ్లను నిర్వహించడానికి అనుమతు లు ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి,జిల్లా గను లు భూగర్భశాఖ అధికారి ఎల్ వంశీధర్ రెడ్డి,జిల్లా రిజిస్టర్ నాగలింగేశ్వరరావు డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్ మధు సూద న్,జిల్లా ఆడిట్ అధికారి ఎ వి వి సత్యనారాయణ, ఎన్ఫో ర్స్మెంట్ ఆఫీసర్ పి శివ రామకృష్ణ,ఆర్ అండ్ బి సూప రింటెండెంట్ ఇంజనీర్ బి. రాము,జల వనరుల శాఖ డి ఈ బి శ్రీనివాసరావు,అధికా రులు రియాల్టీ ఇన్స్పెక్టర్ టి. సుజాత,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# ఎక్సైజ్ దాడుల్లో 12 కేసుల్లో 13 మంది అరెస్ట్

**ఎక్సైజ్ సిఐ నాగేశ్వరరావు.**



**ఆలమూరు నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** ఆలమూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ అధికారులు అక్టోబర్ నవంబర్ నెలలో నిర్వహించిన దాడుల్లో నాటు సారా, అక్రమ మద్యం విక్రయిస్తున్న 12 కేసులు నమోదు చేసి 13 మందిని అరెస్టు చేసినట్లు ఆలమూరు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఐడి నాగేశ్వరరావు తెలిపారు. ఈ కేసులలో 42 లీటర్ల నాటు సారా 19 లీటర్లు అనధికార మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. దీంతోపాటు సుమారు 400 లీటర్ల బెల్లం ఊటను, రెండు ద్విచక్ర వాహనాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు నాగేశ్వరరావు తెలిపారు. అనధికారికంగా మద్యాన్ని అమ్మినట్లు కానీ, ఎమ్మార్పీ కన్నా అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నట్లుగాని అలాగే బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లుగాని సమాచారం ఉంటే తక్షణం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. తరచు నాటు సారా, అక్రమ మద్యం విక్రయాలు చేపడితే వారిపై పిడి యాక్ట్ ప్రయోగిస్తామని నాగేశ్వరరావు తెలిపారు. బెల్ట్ షాపులు, నాటు సారా విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిస్తే 970 1287828 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించాలని, అలాంటి వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని నాగేశ్వరరావు తెలిపారు.

**బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న ఇరువురు అరెస్ట్**

ఆలమూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మండపేట టౌన్ లో అక్రమంగా మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై దాడి చేసి ఇరువురిని అరెస్టు చేసినట్లు సిఐ నాగేశ్వరరావు తెలిపారు. టీ ఇజ్రాయిల్, జి సూర్యనారాయణ అనే వ్యక్తుల వద్ద నుండి 21 మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## అల్లూరి జిల్లా పెదబయలులో భారీ వర్షం



**అల్లూరి జిల్లా. డుంబ్రిగుడ. నవంబర్ 12.(అఖండ భూమి):** మంగళవారం ఏజెన్సీ ప్రాంతమంతా చలి గాలులు తో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో పెదబయలు మండల కేంద్రంలో భారీ వర్షం కురిసింది. దీంతో వాహనదారులు, పాదాచారులు, చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాగా భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## 11 కెవి విద్యుత్ స్తంభం పై మంటలు

**కాట్రేనికోన నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** కాట్రేనికోన మండలం సావరం వద్ద 11 కెవి విద్యుత్తు స్తంభం వద్ద మంటలు చెలరేగాయి. విద్యుత్తు తీగలపై కొబ్బరి చెట్ల ఆకులు ఉండడంతో ఈ ఘటన జరిగిందని స్థానికులు అంటున్నారు.



## విద్యార్థులకు పదవ తరగతి భవిష్యత్తు 100% ఉత్తీర్ణత

**కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్...**



**అమలాపురం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత చదు వులకు తొలిమెట్టు అయిన పదవ తరగతి విద్యార్థుల భవి ష్యత్తును తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికతో అడుగులు వేస్తోందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు పదవ తరగతి విద్యార్థు ల 100% ఉత్తీర్ణత సాధించాల నే సంకల్పంతో రూపొందించిన వంద రోజులు కార్యాచరణ ప్రణాళికను కలెక్టర్ ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా మాట్లా డుతూ పాఠశాల విద్యతోనే విద్యార్థుల చదువు ఆగిపోకూ డదనే ఆలోచనతో వారి రేపటి భవితకు పాఠశాల విద్య నాంది కావాలని పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు తప్పిపోకూడదని ప్రత్యేక కార్యాచరణను ప్రతి ఏడాది చేపట్టడం జరుగుతోం దన్నారు.పదో తరగతి విద్యా ర్థులకు ఉదయం,సాయంత్రం ప్రత్యేక తరగతులను నిర్వహి స్తూ 100 శాతం వారు ఉత్తీర్ణత సాధించేలా పకడ్బందీ ప్రణాళిక తో అధికార యంత్రాంగం ముం దుకు సాగుతున్నదన్నారు.

## గ్రామపంచాయతీల అభివృద్ధిపై ప్రణాళిక శిక్షణ తరగతులు






**అనకాపల్లి జిల్లా నాతవరం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** గ్రామ పంచాయితీల అభివృద్ధి ప్రణాళికల్లో భాగంగా 2025 26 వా సంవత్సరానికి గాను గ్రామాల ఏ విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి అనే దానిపై యాక్షన్ ప్లాన్ కొరకు మంగళవారం మండల ప్రజా పరిషత్తు సమావేశ మందిరంలో మండల స్థాయి అధికారులకు పంచాయతీ కార్యదర్శులు వివో ఎలా సభ్యులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని మండల అభివృద్ధి అధికారి కే ఉషశ్రీ అన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులతో పాటు బుధవారం ప్రజా ప్రతినిధులకు కూడా గ్రామాల అభివృద్ధి గ్రామాల అభివృద్ధి ప్రణాళికలపై బుధవారం శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు అభివృద్ధి ప్రణాళికల్లో భాగంగా ఏ బడ్జెట్ ఏ రేషియోలో దేనికి ఎంత ఖర్చు పెట్టాలి ఎలా చేయాలో తెలియజేయడం జరుగుతుందని అన్నారు మండల అధికారులతో పాటు ప్రజా ప్రతినిధుల ద్వారా గ్రామాలలో ప్రధాన సమస్యల అయిన మంచినీరు డ్రైనేజీలకు వచ్చిన నిధులలో ప్రాధాన్యత బట్టి ప్రజా ప్రతినిధులకు అర్థమయ్యే విధంగా శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఈ ఓ పి ఆర్ డి ఎస్ ఎన్ వి మూర్తి ఎంపీపీ సాగిన లక్షణాన్ని మూర్తి మండల ప్రత్యేక అధికారి నాగ శిరీష అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో వ్యక్తి మృతి



**దుమ్ముగూడెం, నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామం చివరిలో భద్రాచలం వైపు వస్తున్న ఇసుక లారీ తన ఎదురుగా వస్తున్న టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనాన్నీ ఢీకొనడంతో టీవీఎస్ ఎక్సెల్ మీద ప్రయాణిస్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. యాక్సిడెంట్ చేసి లారీని ఆపకుండా అతివేగంతో లారీ డ్రైవర్ పరారీలో ఉండగా పోలీస్ అధికారులు ఆ లారీని వెంబడించి లక్ష్మీనగరం గ్రామంలో పట్టుకున్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి వివరాలు మారేడుబాక గ్రామానికి చెందిన అర్జున్ వయసు 60 సంవత్సరాలు అన్ని నిర్ధారించడం జరిగింది.

## బీసీ వసతి గృహంలో మండల స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

**ప్రారంభించిన ఏబిసిడబ్ల్యూఓ విజయలక్ష్మి**



**భద్రాచలం, నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** భద్రాచలం మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం,జిల్లా అధికారి డిబిసిడిఓ ఇందిరా ఆదేశాల మేరకు భద్రాచలం మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభం అయ్యాయి.ఈ కబడ్డీ ఆటల పోటీలను ఏబిసిడబ్ల్యూఓ విజయలక్ష్మి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఆటలు పోటీలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని,ఆటలతో పాటు చదువుల్లో కూడా ముందుండి మంచిగా చదువుకొని ఉన్నతమైన శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులను కోరారు. మంచిగా చదువుకొని పాఠశాలకు,వసతి గృహానికి,తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. ఈ ఆటలు ప్రశాంతమైన వాతావరణంలో బీసీ వసతి గృహంలో ఘనంగా జరిగాయని ఈ ఆటల పోటీలు రెండు రోజులపాటు కోకో, వాలీబాల్,రన్నింగ్ ఆటలు పోటీలు కూడా జరుగుతాయని విజయలక్ష్మి తెలిపారు. ఆటలు పోటీల కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యారాలు పద్మజ,వసతి గృహ అధికారి గద్దల నరసింహారావు,టీచర్స్, పిఈటి తదితరులు పాల్గొన్నారు.


## రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద ప్రజలకు అనుకూలమైన బడ్జెట్




**త్రిపురాంతకం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద ప్రజలకు అనుకూలమైన బడ్జెట్ గా ఉంది అని దూపాడు గ్రామ సర్పంచ్ అనూష అన్నారు. 2019 తరువత పరిణామాలు రాష్ట్ర చరిత్రలో చీకటి రోజులు అని పేర్కొన్నారు.ఆంధ్ర ప్రదేశ్ కి పెట్టుబడులు రాకుండా చేశారు అని అన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసారన్నారు. నిన్నటిరోజున రాష్ట్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆగిన ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి వైపుకు పరుగులు పెట్టించే బడ్జెట్ ఇది, ఆర్థిక కష్టాల్లో సానుకూల నమ్మకం కలిగించేలా రాష్ట్ర బడ్జెట్ అని దూపాడు గ్రామ సర్పంచ్ ఎనిబెర అనూష అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి పెద్ద పీఠ వేస్తూ, అన్ని రంగాల వారికి న్యాయం చేస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టారు అని అనూష అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాష్ట్ర కేబినెట్ మంత్రులకు మరియు ఎంమ్మెల్యే లకు హృదయపూర్వక ధన్యవాదాములు. ఎనిబెర అనూష సర్పంచ్ దూపాడు గ్రామ పంచాయత్

## ఇసుకత్రిపురవరం ఎంపీపీ స్కూల్ లో మెటీరియల్ ధ్వంసం






**పుల్లలచెరువు నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలంలో ఇసుకత్రిపురవరం ఎంపీపీ స్కూల్ లో ఎవరు గుర్తు తెలియని వ్యక్తులు స్కూల్ లోకి చొరబడి తలుపులు పగలగొట్టి బాత్రూమ్స్ సంబంధించిన గ్లాస్ పగలగొట్టి వాటిని ధ్వంసం పింగాని గ్లాస్ పైప్స్ ను వాటర్ పైప్స్ ధ్వంసం చేసారని తెలుకొని స్కూల్ హెడ్ మాస్టర్ పోలీస్ స్టేషన్ లో కంప్లీట్ ఇవ్వడం కూడా జరిగింది ఈవిషయం గ్రామప్రజలకు తెలియజేయడం జరిగింది ఇది తెలుసుకున్న గ్రామప్రజలు గుర్తుతెలియని వ్యక్తులను పట్టుకోవాలని కోరుకుంటున్నారు

## నీలం పేటలో ఘనంగా ఉచిత పశు గర్భ కోశ అవగాహన సదస్సు చికిత్స శిబిరం



**నర్సీపట్నం, నవంబర్-12( అఖండ భూమి ):** నర్సీపట్నంలో చెట్టుపల్లి పశు వైద్యశాల వైద్యుల ఆధ్వర్యంలో మంగళవారం నర్సీపట్నంలో స్థానికంగా గల నీలం పేట గ్రామంలో డిఎల్డిఏ విశాఖపట్నం వారి ఉచిత పశు గర్భకోస అవగాహన సదస్సు కార్యక్రమం ఘనంగా నిర్వహణంగా జరిగింది అన్నట్లుగా కార్యక్రమం అధ్యక్షులు తెలియపరచడం జరిగింది. అయితే ఇక్కడి నిర్వహించిన కార్యక్రమంలో నర్సీపట్నం సహాయ సంచాలకులు డాక్టర్ డబ్ల్యు రాంబాబు స్థానిక సర్పంచ్ అప్పలనాయుడు, వెంకు నాయుడు కార్యక్రమం ప్రారంభోత్సకులుగా వ్యవహరించడం జరిగిందన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా 54 ఎదకు రాని పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, గొంతు వాపు వ్యాధి టీకాలు, వేయడం జరిగిందన్నారు. 17 లేగ దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగింది అన్నారు.అలాగే 46 మేకలకు 62 కోళ్ళకు వివిధ వ్యాధులకు చికిత్సలు వంటివి వైద్యులు చేయడం జరిగిందన్నారు. ఘనంగా నిర్వహణ గా జరిగిన ఈ కార్యక్రమంలో నీలంపేట గ్రామస్తులనే కాకుండా అందరి రైతులు కార్యక్రమంలో పాల్గొని సహాయ సహకారాలు అందించే వారిగా కనిపించారన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పి నరేష్, డాక్టర్ రమేష్,డాక్టర్ హరి ప్రియ, డాక్టర్ శిరీష, డాక్టర్ సురేష్, డాక్టర్ పుష్ప,మరియు పశుసంవర్ధక సహాయకులు కన్నబాబు,రవిచంద్ర,కృష్ణ, గోపాలమిత్ర గంగరాజు,రాము, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు అని తెలియజేశారు.

## పొలం పిలుస్తుంది




**త్రిపురాంతకం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలంలోని జీ ఉమ్మడివరం పంచాయతీలోని రైతు సేవా కేంద్రంలో మంగళవారం పొలం పిలుస్తుంది అనే కార్యక్రమంనిర్వహించారు ఈ కార్యక్రమంలో వ్యవ సాయ సహాయకులు యోగి రెడ్డి వరి పంట ను పరిశీలించారు వరిలో ఎక్కువగా ఆకు చుట్టు పురుగును గమనించారు ఆ యొక్క ఆకు చుట్టు పురుగు ఎక్కువగా ఆలస్యంగా వరి నాటిన పొలాల్లో మరియు వర్షాభావ పరిస్థితుల్లో పొలం చుట్టూ నీడ ప్రదేశాలు ఉండటం వలన నత్రజని ఎరువులు అధిక మోతాదుల్లో వాడటం వలన ఈ యొక్క పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుందని అంతేకాకుండా వాటి నివారణకు పిలక దశలో చేనుకు అడ్డంగా తాడును రెండు లేక మూడుసార్లు లాగితే పైర్ మీద ఉన్న పురుగులు కింద పడిపోతాయని అంతేకాకుండా ఇంకా క్లోరోపైరిపాస్ 250 మిల్లీలీటర్లు లేక ఒకటి. ఐదు గ్రాముల లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని అలాగే ప్రధానమైన పసల్ బీమా యోజన గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు యోగి రెడ్డి గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

అఖండ భూమి

బుధవారం 13-11-2024

## మృతుడి కుటుంబానికి సర్పంచ్ గుణ్ణం రాంబాబు ఆర్థిక సాయం అందజేత



**ఆలమూరు నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన ఆలమూరులో వీధి కుక్కల దాడిలో మరణించిన వృద్ధుడి కుటుంబానికి గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు తోడుగా నిలిచారు. అంగర సూర్యరావు(70) అనే వృద్ధుడు కలవచర్ల గ్రామంలో వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మరణించాడు. ఈ మేరకు సర్పంచ్ గుణ్ణం రాంబాబు మంగళవారం సాయంత్రం ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కుటుంబానికి తాను అండగా ఉంటానని ఎలాంటి అవసరం వచ్చినా తనకు తెలియజేయాలని భరోసా ఇచ్చారు. కొంత ఆర్థిక సాయంతో పాటుగా నిత్యవసర సరుకులు అందించారు.సర్పంచ్ గుణ్ణం రాంబాబుని పలువురు అభినందించారు.

## వారానికి మూడుసార్లు క్యాన్సర్ పరీక్షలు..

### కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్..



**అమలాపురం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** నాన్ కమ్యూనకబుల్ వ్యాధులు (ఎన్.సి.డి) 3.0 ఇంటింటి సర్వే ఈనెల 14 నుండి 9 నెలల పాటు నిర్వ హించబడుతుందని దీనిలో ప్రధానంగా నోటి క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్ గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహిం చడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు మంగళవారం ఇంటింటిసర్వే ముద్రించిన గోడ పత్రికను కలెక్టర్ ఛాంబర్ నం దు ఆవిష్కరించారు ఈ సంద ర్భంగా మాట్లాడుతూ క్యాన్సర్ స్క్రీనింగ్ సర్వే 9 నెలల పాటు వారంలో మంగళ, బుధ, గురు వారాలలో ఏఎన్ఎం,ఎం ఎల్ హెచ్ పి ,ఆశా వర్కర్లు ఇంటిం టి సర్వేలో పాల్గొని వ్యాధుల ను గుర్తిస్తారని తెలిపారు.రోజు వారి 15 గృహాల నుండి 20 గృహాలను వీరు సందర్శించి వ్యాధులను గుర్తించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సర్వేలో గర్భాశయ క్యాన్సర్ వైద్య పరీక్షల కొరకు దగ్గర్లోని ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం వద్దకు తీసుకెళ్లి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలి పారు.ఈ సర్వేలో గుర్తించిన క్యాన్సర్ కేసులు అనుమానిత కేసులు మెరుగైన వైద్య సేవల కోసం కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి తరలిం చి చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్య క్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎం.దుర్గారావు దొర, అదనపు డిఎం అండ్ హెచ్ ఓ సి హెచ్ వి భరత లక్ష్మి, ఎన్సిడి కోఆర్డినేటర్ జాన్ లెవ్వి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా కముజు శ్రీనివాస్





ముమ్మిడివరం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్): జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా ముమ్మిడి వరం మండలం అనాతవరం గ్రామానికి చెందిన కముజు శ్రీనివాస్ నియమితులయ్యారు ఆదివారం శ్రీశైలంలో జరిగిన సంఘ రాష్ట్ర సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళ రావు చేతుల మీదుగా నియా మక పత్రాన్ని అందుకున్నారు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీల అభివృద్ధి కి తనవంతు కృషి చేస్తానని తనను నియమించిన జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యకు రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళ రావుకు ధన్యవాదాలు తెలియ జేశారు...

## జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు

**నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెంలోని శాఖా గ్రంధాలయం ఆధ్వర్యంలో ఈనెల 14వ తేది నుంచి 20వ తేది వరకు 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను ఘనంగా 'నిర్వహిస్తున్నట్లు గ్రంధపాలకురాలు కటికల ఝాన్సీ తెలిపారు. 14వ తేదీన బాలల దినోత్సవం, 15వ తేదిన పుస్తక ప్రదర్శన, 16 వ తేదిన గ్రంధాలయ ఉద్యమ కారుల జీవిత చరిత్రలు వివరించుట, 17 వ తేదిన కవి సమ్మేళనం, 18 వ తేదిన ముగ్గుల పోటీలు, 19 వ తేదిన క్విజ్ పోటీలు, 20 వ తేదిన ముగింపు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. వారం రోజులు పాటు గ్రంధాలయంలో జరిగే ప్రతి కార్యక్రమంలో విద్యార్థులు విరివిగా పాల్గొన్నాలని ఆమె కోరారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం




**యర్రగొండపాలెం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని కొలుకుల, గోళ్లవిడిపి గ్రామాలలోని రైతు సేవ కేంద్రాల నందు మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్నరైతులతో కలిసి సాగులో ఉన్న కంది, పత్తి, మిరప పంటలను పరిశీలించారు. ఈ సంధర్భంగా మండల వ్యవసాయ అధికారి కెవి. ' శేషరెడ్డి మాట్లాడుతూ' ప్రస్తుతం కంది కల్లె దశలో ఉన్నందున చిగుర్లను ఒక అడుగు మేర కత్తిరించాలని తెలిపారు. ఇలా చేయడం మూలంగా పైరు ఎదుపుగా పెరిగి, కాయ తోలుచు పురుగును నివారించవచ్చునన్నారు. అదేవిధంగా మొగ్గ దశలో పురుగు గుడ్లను గుర్తించిన వెంటనే ఐదు గ్రాముల వేప నూనె, క్లోరోపైరీఫాస్ 2.5 ఎంఎల్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. దీంతో పురుగులను అరికట్టవచ్చునని వివరించారు. మిరప పంటలో కొమ్మ ఎండు తెగులు అధికంగా ఉందన్నారు. దాని నివారణుడు ప్రొపినెబ్ రెండు గ్రాములు లీటరు నీటికి కలిసి పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎల్ మాల్యాద్రి రెడ్డి, డి ధనేశ్వర నాయక్, విఏఏలు షేక్ మస్తాన్ వలి, పి పార్వతి బాయ్, మార్కెట్ సిబ్బంది శ్రీనివాసరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**త్రిపురాంతకం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** సిమెంట్ రోడ్ల నిర్మాణ%శీ% చేపట్టేందుకు కూటమి ప్రభుత్వం లోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు పంచాయత్ రాజ్ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గ టిడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు చేతుల మీదగా ప్రారంబించిన సీసీ రోడ్లను, దూపాడు గ్రామంలో సిమెంట్ రోడ్ల పనులు ప్రారంబించిన గ్రామ సర్పంచ్ ఎనిబెర అనూష


## కించుమండ పంచాయతీ రైతు భరోసా కేంద్రం అసంపూర్తి



**అల్లూరి జిల్లా.డుంబ్రిగుడ నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** గత ప్రభుత్వ హయాంలో మొదలు పెట్టిన రైతు భరోసా కేంద్రం ఇంతవరకు పూర్తి కాలేదు. నిధులు లేకపోవడంతో అసంపూర్తిగా నిలిచి పోయిన్ది. ప్రస్తుత ప్రభుత్వమైన పట్టించుకోని పూర్తి చేస్తే రైతులకు ఉపయోగ కరంగా ఉంటుందని పంచాయతీ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సంక్షేమానికి సారధి అభివృద్ధికి వారధి

### ఇది సకల జనుల బడ్జెట్ డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు,



**పిట్టలవానిపాలెం నవంబర్ 12 (అఖండ భూమి) :** ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వం – ప్రజల కోసం బడ్జెట్ ప్రవేశపెట్టిన మన ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడుకి ఆర్థిక శాఖ మాత్యులుకి ధన్యవాదములు తెలుపుతూ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా నిన్న ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ ప్రజారంజకంగా ఉంది అని డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో నష్టపోయిన ఆర్థిక వ్యవస్థను ఆగిపోయిన సంక్షేమ పథకాలను పునరుద్దిస్తూ,అభివృద్ధికి ఊపిరి పోస్తూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఈ బడ్జెట్ ప్రవేశపెట్టబడినది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటికీ ఈ బడ్జెట్ లో నిధులు కేటాయించడంతో ఇప్పటివరకు ఈ పథకాల గురించి విమర్శించిన నోరులు మూగబోయయి అని చెప్పవచ్చు అన్నారు విద్యా వ్యవస్థకు కేటాయించిన నిధులు తల్లికి వందనంతో పాటుగా శాస్త్ర సాంకేతిక విజ్ఞాన పరిశోధన రంగాల వైపు పయనించే విధంగా విద్యా వ్యవస్థ ఉండాలనే ఉద్దేశంతో మన విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ ఆలోచన విధానం హర్షించదగినది కొనియాడారుజి ఆ వైపుగా ఈ బడ్జెట్ కేటాయించబడింది.అదేవిధంగా మన దేశంలోనే మన రాష్ట్ర విద్యా వ్యవస్థ ఒక మాదిరిగా ఉంటుంది అనుటలో సందేహం లేదు. మహిళలకు ఇచ్చిన హామీలు సూపర్ సిక్స పథకాల అమలు దిశగా ఈ బడ్జెట్ కేటాయించబడింది . మహిళా సాధికార దిశగా డ్వాక్రా మహిళలు ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవలసిందిగా తెలిపారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు అండగా అధిక మొత్తంలో బడ్జెట్ కేటాయించడంతో ఇది సకల జనుల బడ్జెట్ అయింది అని దీనితో ఎస్సీ ఎస్టీలకు ఆగిపోయిన సంక్షేమ పథకాలకు జీవం పోసిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబుదే రైతులకురైతే రాజు అన్న మాదిరిగా నిధులు కేటాయించడం జరిగినది తెలిపారు అన్నదాత సుఖీభవ తో పాటుగా అనేక యంత్ర పరికరాలకు సబ్సిడీలు కల్పించబడుతున్నవి. రైతులకు ప్రభుత్వం వచ్చిన మూడు నెలలకే వచ్చిన వరదలకు నష్టపోయిన రైతులకు 20 రోజులలోనే నష్టపరిహారం అంచనా మరియు నష్టం పరిహారం చెల్లించుట జరిగింది. ఇదే విధంగా అన్ని రంగాలకు నిధులు కేటాయించి గత ప్రభుత్వ పాలకుల నోర్లు మూయించి రాష్ట్ర ప్రజలచే శభాష్ అనిపించుకున్న ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏ దక్కుతుందని మన స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ బాపట్ల నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ బాటలు వేస్తున్న సమయంలో ఈ బడ్జెట్ కేటాయింపులతో బాపట్ల నియోజకవర్గానికి అవసరమైన నిధులను తెప్పించి రాష్ట్రంలోనే బాపట్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి అంటే ఈ విధంగా ఉండాలని అభివృద్ధి చేసి చూపిస్తారని ఎలాంటి సందేహం లేదు అహర్నిశలు నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్న మన శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ కి ఆర్థిక శాఖ మాత్యులు పయ్యావుల కేశవ్ కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ధన్యవాదములు తెలుపుతూ రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి మరియు సంక్షేమ పండుగల శుభాకాంక్షలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించుకుందాం శాస్త్ర సాంకేతిక,విజ్ఞాన, పరిశోధన రంగాల వైపు పయనిద్దాం తెలియజేశారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కరాటం ప్రవీణ్



**అమలాపురం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు రంగం సిద్ధమ్కెంది. తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది.డిసెంబర్ 5వ తేదీన ఈ స్థానానికి ఉప ఎన్నిక జరగ నుంది.నోటిఫికేషన్ విడుదల చేయడంతో నామినేషన్ల దాఖ లు మొదలయ్యాయి.త్వరలో జరగున్న ఉపాధ్యాయ ఎమ్మె ల్సీ ఎన్నికల్లో అమలాపురం మండలం,రెడ్డిపల్లి గ్రామానికి చెందిన సేవారత్న,డొక్కా సీతమ్మ నేషనల్ అవార్డు గ్రహీత కరాటం ప్రవీణ్ పోటీ చేసేందుకు సమాయుత్తం అవుతున్నట్లు జోరుగా ప్రచారం సాగుతుంది.విద్యార్థి సంఘ నాయకుడుగా,కోనసీమ రైల్వే రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమాల్లో కీలకంగా పనిచేశా రు.అలాగే సమ్మెక్యాంధ్ర ఉద్య మంలో పలు జేఏసీ సభ్యులతో కలిసి ప్రవీణ్ పనిచేశారు. ప్రస్తుతం ఉపాధ్యాయ జేఏసీ రాష్ట్ర కార్యదర్శిగా సేవలు అందిస్తున్నారు.ప్రముఖ అమలాపురం శ్రీ వెంకటేశ్వర కళాశాల వైస్ చైర్మన్‌గా బాధ్య తలు నిర్వహిస్తున్నారు.అలాగే తండ్రి స్వర్గీయ కరాటం సుబ్బా రావు గ్రామ సర్పంచ్ గా, సొసై టీ అధ్యక్షులుగా పనిచేసారు. అలాగే తన భార్య ప్రసన్న రెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికై ప్రజలకు సేవలు అందిస్తున్నారు.పిన తండ్రి నరసింహారావు ప్రైవేట్ కాలేజీల అసోసియేషన్ ఉభ య గోదావరి జిల్లాల అధ్యక్షు నిగా పనిచేస్తున్నారు. ప్రవీణ్ కు తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలో ఉపాధ్యాయులతో ఉన్న మంచి సంత్సంబంధాలు తనకు మంచి విజయాన్ని చేకూరుస్తాయని ప్రవీణ్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# రోడ్డుపైకి వచ్చేలా అక్రమ నిర్మాణాల ఇళ్లు

### అంతస్తుల నిర్మాణంతో అద్దెలకిచ్చుకుంటూ నివాసాలు



**నర్సీపట్నం, నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** నర్సీపట్నం పేరుకే మున్సిపాలిటీగా కనిపిస్తుంది కానీ సమస్యలుగా కనిపిస్తున్న సమస్యలకు పరిష్కారం కనిపించకపోవడం పట్ల అసంతృప్తిగా కూడా కనిపించే వారిలా పలువురు ప్రజలు కనిపిస్తున్నారు.నర్సీపట్నం నుండి మునుపల్లి, గురందరపాలెం వెళ్ళు మార్గం రోడ్డు వైపు ఆక్రమణల నిర్మాణాలు అధికంగా కనిపిస్తుండటమే ఇందుకు కారణమని తెలియపరిచే వారిల కనిపిస్తున్నారు.రోడ్డు రహదారి స్థలాలను ఆక్రమించే వారిలా డ్రైనేజీ కాలువలు పై సైతం ఇంటి నిర్మాణం చేసుకునే వారిగా రహదారి పక్కన గల కొందరు ఇళ్ల నిర్మాణం చేసుకునేవారు కనిపిస్తున్నారు. అయితే ఇక్కడే వార్డు నందు మూడో వార్డు కాలనీవాసులు ఇదివరకు పరిష్కారం దొరకని మురుగు కాలువ సమస్యలతో దోమల బాధలతో పలు ఇబ్బందులు పడేవారు. ఇలాంటి పరిస్థితుల్లో అప్పట్లో తాము పడుతున్న బాధలను ఎవరూ పట్టించుకోకపోవడంతో దీంతో కాలనీలో ఉండే కాలనీవాసులే తమ సొంత ఖర్చులతో మురుగునీరు పోయేందుకు కాలువలను ఏర్పాటు చేసుకొన విషయంగా కాలువల నిర్మాణం చేసుకునే వారిగా కనిపించడం జరిగింది. అయితే ఇక్కడ వీరు కాలువ నిర్మాణం చేసుకున్న సమయంలో వీరి కాలువల పక్కనే గల ఆక్రమణ నిర్మాణంగా నిర్మాణంతో కనిపించే ఇల్లు కాలువలు నిర్మించుకునే పనిలో అవరోధంగా అడ్డుగా కనిపించడంతో ఇక్కడి కాలనీ వాసులు వారి ఇంటి యజమానితో కాలువ సమస్య విషయమై చెప్పగా ఆ ఇంటి యజమాని పక్కనుండి కాలువ పోవు మార్గాన్ని మరల్చుకోమని దురుసుగా సమాధానం చెప్పడంతో అప్పట్లో సచివాలయం సిబ్బంది వారు ఇక్కడి కాలువ సమస్య విషయమై కాలువ సంఘటన స్థలం కు రావడమే కాకుండా ఇక్కడ కాలనీవాసులు కాలువల సమస్య నిమిత్తం కాలనీ వాసులు సొంత ఖర్చులతో కాలువలు ఏర్పాటు చేసుకుని తీరు అలాగే పక్కనే ఉన్న ఆక్రమణ నిర్మాణంతో కనిపించే ఆ ఇంటి తీరును పరిశీలించాక అప్పట్లో సచివాలయం వారు చెప్పడం జరిగింది ఎటువైపు చూసినా ఆక్రమణగా కనిపిస్తున్న ఈఇంటి నిర్మాణం తీరు పట్ల ఇంటి యజమానులకు నోటీసు ఇవ్వాలని అప్పట్లో సచివాలయం వారు కూడా తెలియపరచడం జరిగింది. అయితే ఇక్కడ కాలనీవాసులు సొంతంగా ఏర్పాటు చేసుకున్న కాలువ నిర్మాణ పనులు అయితే పూర్తయ్యే గాని ఆక్రమణ నిర్మాణంగా కనిపించే ఆ ఇంటి పట్ల మాత్రం ఎలాంటి చర్యలు తీసువడం జరగలేదన్నారు. అయితే ఇలాంటి నిర్మాణాల కారణంగా కాలనీ వాసులనే కాకుండా ఇక్కడికి రోడ్డు రహదారి మార్గంలో వాహన ప్రయాణాలు చేసే వారిని సైతం విశాలంగా ఉండాల్సిన రోడ్డు ఆక్రమణల నిర్మాణాల కారణంగా ఇరుకు రోడ్డుల మారి కనిపిస్తుండటంతో తీవ్రంగా అసహనం వ్యక్తం చేసే వారిల కనిపిస్తున్నారు. ఇక్కడి ఆక్రమణ ఇంటి నిర్మాణం చేసుకొని డ్రైనేజీ కాలువల పై సైతం నిర్మాణాలు జరిపి మరి కింద పోర్షన్లకు పైన అంతస్తుల నిర్మాణం జరిగి మరి అద్దెలకు ఇచ్చుకుంటూ అక్రమంగా ఇంటి నిర్మాణంగా చేసుకునే జీవిస్తున్న వీళ్లు అయితే అక్రమ నిర్మాణాలతో కనిపించడమే కాకుండా అద్దెలకించుకుంటూ దండిగానే డబ్బులు సంపాదించుకుంటున్నారని అంటున్నారు. కానీ ఇక్కడ దారిన పోయే వాహన చోదకులుగా ప్రయాణాలు చేసే వారికి ప్రయాణికులకే గాని ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు. కావున ఇప్పటికైనా ఇక్కడ అక్రమణ నిర్మాణం జరిపిన స్థలం ప్రభుత్వ రోడ్డు రహదారికి సంబంధించిన స్థలంగా గుర్తించి ఇప్పటికైనా ఇరుకు రోడ్డు దారి మార్గంగా కాకుండా రోడ్డుకు ఉండాల్సిన ప్రభుత్వ పరిధికి సంబంధించిన రోడ్డు మార్గంల ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా చేయాలని కోరుకుంటున్నాం అంటూ ఇక్కడి వారంతా తెలియపరుస్తున్నారు. అలాగే రక్షణాత్మకంగా సౌకర్యవంతమైన%% ప్రయాణాలు చేసే వారిలా రోడ్డు రహదారి స్థలాలను విశాలంగా చూడాలని కూడా కోరుకుంటున్నామంటూ తెలియపరిచే వారిల ఇక్కడి వీరంతా కనిపిస్తున్నారు.

### తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతోనే

## కార్యకర్తలకు కొండంత అండ

### రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు



**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు తోనే పార్టీ కార్యకర్తలకు కొండంత అండ అని రాష్ట్ర పర్యాటకశాఖ డైరెక్టర్ కి కిల్లు వెంకట రమేష్ నాయుడు అన్నారు. మంగళవారం నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన పాడేరు పలు ప్రాంతాల్లో టిడిపి సభ్యత్వం నమోదును కిల్లు వెంకట రమేష్ నాయుడు ఆధ్వర్యంలో పాడేరులో ఆదివాసి ఆటో కార్మిక సంఘం అలాగే మోదకొండమ్మ ఆలయ సమీపంలోనూ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు తీసుకున్న ప్రతి ఒక్కరికి పార్టీ అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. సభ్యత నమోదు తీసుకున్న వ్యక్తి ఎటువంటి ప్రమాదంలో అయినా మరణించినట్లయితే మట్టి ఖర్చులు నిమిత్తం పదివేల రూపాయలు అందించడమే కాకుండా విద్య వైద్య సదుపాయాలు కల్పనకు కూడా అందివ్వడం జరుగుతుందని ఆయన అన్నారు అలాగే గతంలో రెండు లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం ఉండేదని కానీ నేడు అయిదు లక్షలకు పెంచడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీలు కూడా కార్యకర్తలకు ఇంతలా గుర్తింపు పార్టీలు లేవని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. సభ్యత నమోదులో టిడిపి నాయకులు కార్యకర్తలు పాలు పంచుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఉల్లి రాంబాబు తెలుగుదేశం పార్టీ నాయకులు శోభ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల నాణ్యత లేని మేనపై చర్యలు లేవా...?






**అల్లూరి జిల్లా అనంతగిరి నవంబర్ 12( అఖండ భూమి):** మండల కేంద్రమైన బాలికల -2 పాఠశాలలో గత వారం రోజుల్లో అఖండ భూమి దినపత్రికలలో నాణ్యతలేని మెనూ అమలు చేస్తున్నారని కథనాలు వచ్చినప్పటికీ మండల సంబంధిత ఉన్నత అధికారులు పాఠశాలలో వెళ్లే పర్యవేక్షణ లేకపోవడం విద్యార్థినిలు విద్యార్థుల తల్లిదండ్రులు మండల స్థాయి అధికారులపై మండి పడుతున్నారు,అనంతగిరి బాలికల-2 ఆశ్రమ పాఠశాలలో నాణ్యత లేని భోజనం పెడుతున్నప్పటికీ చూసి చూడనట్టు వ్యవహరించడం పై ఆ యొక్క పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థినిలను చిన్న చూపు వ్యవహరించడంపై విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులు కు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ఆహార విషయం లో చెరుపులు మార్పులు రాకపోవడంతో పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న రాజ్యలక్ష్మి ( ఫుల్ టైం వార్డెన్)గా ఏకధాటిక ఒకే పాఠశాలలో 10 సంవత్సరం కాలం వ్యవది గడుస్తున్న ఇటువంటి వారిపై దృష్టి పెట్టకపోవడంతో పాఠశాలల్లో ఆడింది ఆట పాడింది పాటగా మారింది, కాబట్టి ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు మెనూ సక్రమంగా ఆమాలు అయ్యేలా చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు,

అఖండ భూమి



# ప్రజలకు త్రాగునీరుకు బదులుగా మురుగు నీరును సరఫరా చేస్తున్న ప్రజాపనుల శాఖ అధికారులు






**యానం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** యానం ప్రజాపనుల శాఖ ద్వారా యానం నియోజవర్గ ప్రజలకు సరఫరాచేసే త్రాగునీరు రకరకాల రంగులతో రోజు-రోజుకి ప్రజలకు సరఫరా చేసే తాగునీరు దారుణాతి ధారుణంగా సరఫరా చేస్తున్న ప్రజాపనుల శాఖ అధికారులు ప్రజా సమస్యలపై స్పందించని నిద్రమత్తులో యానం ప్రాంతీయ పరిపాలన యంత్రాంగం ఉందని యానం అంబేద్కర్ నగర వాపోయారు. ప్రభుత్వ అధికారులు ఏ.సి రూములలో కూర్చుని ప్రజలు చెల్లించే పన్నులతో అధికారులు జీతాలు పొందుతూ అదే ప్రజలకు సమస్యలు పెంచుతున్నారని దీనిని ఏ విధంగా పరిగణంలోకి తీసుకోవాలో అర్థం కాని పరిస్థితిలలో జీవనం కొనసాగిస్తున్నామని గతంలో పలుమార్లు ఇలాంటి సంఘటనలే ఎదురయ్యాయని అధికారులలో చలనం మాత్రం లేదని అదే పరిస్థితి కొనసాగుతుందని యానం యంత్రాంగంలో మార్పు మాత్రం కనిపించడం లేదని ప్రజా సమస్యలపై అధికారులు స్పందించలేని నాడు ప్రజలు తిరగబడే రోజు దగ్గరలోనే ఉందని యానం అంబేద్కర్ నగర్ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా దుగ్గదుర్తి అనిత మాట్లాడుతూ యానాం లో అనేక శాఖలలో పనిచేస్తున్న అధికారులు అపరిశుభ్రతతో ఉన్న త్రాగునీటిని మీ- అధికారుల ఇంటి వద్దకు వస్తే అదే నీటిని మీరు వినియోగిస్తారా అని ప్రశ్నించారు? మీరు మాత్రం మినరల్ వాటర్ వాడుతూ ప్రజలకు మాత్రం శుద్ధిచేయని త్రాగునీటిని సరఫరా చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు.యానాం అధికార యంత్రాంగం ప్రజల ఆరోగ్యాలతో చెలగాట మాడుతున్నదని పరిశు భ్రంగా మంచినీటి సరఫరా విషయంలో శుభ్రమైన నీరు అందించడంలో అతి దారుణంగా విఫలమైందని,గత ప్రభుత్వంలో ఈ ప్రజా పనుల శాఖలో ఉద్యోగాల పేరుతో 100 ల కొద్దీ ఉద్యోగాలు నియమించిన కూడా ఉపయోగం లేదని వాళ్లు ఎక్కడ విధులు నిర్వహిస్తున్నారో తెలియని అయోమయ పరిస్థితి ఉందని పరిశుభ్రమైన నీటిని అందించడంలో యానాం ప్రజాపనుల శాఖ అనేది పేరుకే తప్ప ప్రజల పట్ల కానీ ప్రజల ఆరోగ్యాల పట్ల గాని ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఈ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై అయోమయ పరిస్థితిలో ప్రజలు జీవనం కోన సాగిస్తున్నారని అధికారులు ప్రజల సమస్యలపై స్పందించకపో%వ%-వారి విధానం మార్చుకోకపోతే ఉద్యమాలు చేయవలసి వస్తుందని ప్రజలు తిరగబడే ఆ-పరిస్థితి తీసుకురావద్దని ఇప్పటికే యానం నియోజవర్గ ప్రజలు అనేక ప్రజా- సమస్యలతో- ఇబ్బందులతో బాధపడుతున్నారని ప్రజలు హెచ్చరించే హెచ్చరికలను కూడా బే ఖాతాలు చేస్తే యానంలో వచ్చే ఉద్రికత పరిస్థితులకు యానం అధికార యంత్రాంగం బాధ్యత వహించవలసి వస్తుందని ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణా సమితి కో-ఆర్డినేటర్ దుగ్గదుర్తి అనిత హెచ్చరించారు.

# యానం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో

## రోగులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులు- ఫిర్యాదులు చేసినా సరే నిద్రపోతున్న ప్రాంతీయ పరిపాలనా యంత్రాంగం





**యానాం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** యానం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి పేరుకే 100 పడకల ఆసుపత్రి.రోగులకు నరకం అంటే ఏంటో చూపిస్తున్న వైద్యాధికారులని యానాం ప్రభుత్వ ఆసుపత్రి తీరు మారడంలేదని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు కనీస సౌకర్యాలు లేకుండా వైద్యులు-అధికారులు ఇష్టానురాజ్యంగా ప్రవర్తిస్తున్నారనిజి ఆస్పత్రిలో పనిచేసే వైద్యులు సమయపాలన పాటించకుండా ఇష్టాను రాజ్యాంగా వచ్చి వెళ్తున్నారని,4 నెలలు కాలంచెల్లిన మందులను రోగులకు ఇస్తున్నారని రోగులకు అవసరమైన మందులు/ఇంజక్షన్లు ఆసుపత్రిలోనే ఉండగా అధికారులు/వైద్యులు కమిషన్లకు కక్కుర్తిపడి బయట ఉన్న ప్రైవేటు మందుల షాపులకు రాస్తున్నారని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు పనివేళల్లో బయట ఉన్న ప్రైవేట్ క్లినిక్ లకు వెళ్లి వైద్యం చేస్తున్నారని ఇదే విషయంలపై ప్రజలు/రోగులు ఎన్నెన్నో సార్లు సంబంధిత/ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినా నిమ్మకు నీరెత్తినట్లు ప్రభుత్వ అధికారులు వ్యవహరిస్తున్నారని రోగులకు మందులు సరఫరా విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ నిమ్మకు నీరెత్తినట్లు మాపందా ఇంతే అని వైద్యులు/అధికారులు ప్రవర్తిస్తున్నారని అనారోగ్యంతో పేద రోగులు ఆసుపత్రికి వస్తుంటే నిలబడి మందులు తీసుకోవడానికి కూడా రోగులకు శక్తి ఉండడం లేదని అనారోగ్యంతో బాధపడుతున్న పేషెంట్లు గంటల తరబడి వైద్యుల-కోసం ఎదురు చూడవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లు ను ఏ మాత్రం పట్టించుకోకుండా అధికారులు ఉంటున్నారని పేద ప్రజలు అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చూపించుకోలేనక పేద-బడుగు-బలహీన-మధ్యతరగతి ప్రజలు యానాం ప్రభుత్వ ఆసుపత్రికి వస్తుంటే పేషెంట్లపట్ల వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అడిగితే సమాధానం చెప్పకుండా మేమింతే మేము ఇలాగే ఉంటాము మీ చేతనయింది చేసుకోండి అనే నినాదంతో ప్రభుత్వ ఆసుపత్రి నడుస్తుందని రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి రావాలంటే భయమేస్తుందని లేనియెడల ప్రభుత్వ ఆసుపత్రి పూర్తిగా మూసివేసి విధులు నిర్వహిస్తున్న వారు విశ్రాంతి తీసుకుంటే మంచిదని అప్పుడు యానం పరిసర ప్రాంతాల ప్రజలు యానం ప్రభుత్వ ఆసుపత్రి పనిచేయడం లేదని తాళ్లరేవు- కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్ళుటకు అవకాశం ఉంటుందని ప్రజలకు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఉపయోగము లేని యానం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిని పూర్తిగా మూసివేయాలని యానం ప్రభుత్వ సామాన్య ఆస్పత్రి డిప్యూటీ డైరెక్టర్ రవి- శంకర్ ఒక చేతగాని అధికారని ఆసుపత్రి చుట్టూ సీ.సీ కెమెరాలు ప్రభుత్వం పెట్టినాసరే ఆస్పత్రిలో జరుగుతున్న విషయములపై-ఫిర్యాదులపై స్పందించని ఒక చేతగాని అధికారి డిప్యూటీ డైరెక్టర్ రవిశంకర్ అని వాపోతున్న రోగులు/ప్రజలు.ప్రభుత్వం ఎస్సీ- కులానికి చెందిన వారికి ఆది-దావిడ వెల్ఫేర్ ద్వారా షుగర్-రోగులకు మందుల నిమిత్తం సహాయాన్ని ఇస్తుందని దానికి సంబంధించిన సర్టిఫికెట్-పై సంబంధిత వైద్యులు సంతకం చేయాలని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు పది-రోజులగా షుగర్-రోగులను ఆసుపత్రి చుట్టూ తిప్పించుకుంటూ సోమవారం- గురువారం రమ్మని చెబుతూ గత 10 రోజులుగా తిప్పించుకుంటూ వస్తే సంబంధిత వైద్యులు ఉండరని ఇలా ఆసుపత్రి చుట్టూ తిప్పించుకుంటూ ఎస్సీ మహిళలని పురుషులను చాలా బాధ పెడుతున్నారని వాళ్ల బాధలను అర్థం చేసుకుని త్వరగా సంబంధిత సర్టిఫికెట్స్ ఇవ్వాలని లేని యెడల సంబంధిత వైద్యుల- అధికారులపై పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కి- ఫిర్యాదు చేస్తామని తెలిపిన దరియాలతిప్ప గ్రామ పెద్దలు కమిడి బాలయోగి,సబ్బతి శ్రీనివాసరావు,గిడ్ల వెంకన్న,దాసరి బుజ్జి ఈ సందర్భంగా తెలిపారు.

# ఏజెన్సీ అందాలు అద్భుతం



**అల్లూరి జిల్లా. డుంబ్రిగుడ నవంబర్ 12.(అఖండ భూమి):** కొండకోనలను చూసినా.. ప్రకృతి ఒడిలో సేదతీరుతున్న మన్యంలో అడుగుపెట్టినా.. అలల సవ్వడితో.. హొయాలోలుకుతున్న సాగర తీరంలో అడుగులు వేస్తున్నా.. ఆధ్యాత్మిక శోభతో ఆహ్లాద పరిచే దేవాలయాల్లో పూజ చేసినా.. ఏ చోటకు వెళ్లినా.. ఏ గాలి పీల్చినా.. భూతల స్వర్గమంటే ఇదేనేమోనన్న అనుభూతిని అందిస్తోంది. విహార విశాల విశాఖ... ప్రపంచంలో పలు ప్రాంతాల్లో ఉన్న ప్రకృతి అందాలన్నీ ఓ చోట చేరిస్తే.. బహుశా దాని పేరే విశాఖ అంటారేమోనాన్నట్లుగా పరిఢావిళుతున్న అందాల జిల్లా... ప్రస్తుతం అల్లూరి జిల్లాగా మారింది. పర్యాటక రంగంలో కొత్త పుంతలు తొక్కుతుంది. రాష్ట్రంలో ఏడాదికి కోటికి పైగా పర్యాటకులు వస్తున్న జిల్లా ఉందంటే అది అల్లూరి జిల్లా అనడంలో ఎలాంటి సందేహం లేదు.

### మన్యం.. ప్రకృతి చెక్కిన శిల్పం

ప్రకృతి కాన్వాస్ పై రమణీయ అందాలు.. చిక్కిలిగింతలు పెట్టే చలిలో కనిపించే.. సహజ సిద్దమైన సోయగాలు, కాలుష్యన్ని దరిచేరనివ్వని ప్రకృతి రమణీయత, కలకాలం గుర్తుండిపోయే ఎన్నో మధుర జ్ఞాపకాలను ముడుపుగా అరకు అందాలు, అల్లూరి మన్యం సోయగాలను వర్ణించ్చాలంటే అక్షరాలు సరిపోవు. ఆంధ్రా ఊటీ అరకు నుంచి ఆంధ్రా కాశ్మీర్ లంబసింగి వరకు ఎటు చూసినా.. ప్రకృతి పలకరిస్తుంది. మది పులకరిస్తుంది. జిల్లాకు వచ్చే పర్యాటక్కుల్లో 80 శాతం మంది అరకు, బొర్రా గుహలు, జెల విహార్ (చాపురాయి ), కొత్తపల్లి, వంజంగి కొండలు





మొదలైన ఏజెన్సీ ప్రాంతాల్లోనూ పర్యాటక స్థలాలను సందర్శిస్తుంటారు. అలాంటి మన్యం అందాలకు మెరుగులు దిద్దేలా కోట్లాది రూపాయలతో అరకు టూరిజం ఏర్పాటు చేసింది.ఏజెన్సీ 11 మండలాలు సహజ సిద్ధమైన అందాలకు నెలవైన 40 ప్రాంతాలకు ఈ టూరిజం సరక్యూట్లో భాగంకానున్నాయి. ఈ అందాలకు మరింత సొగగులద్దె నిర్మాణాలు చేపట్టనున్నారు. జలపాతల సవ్వడి... మన్యంలో జలపాతాల అందాలు కట్టిపడేస్తూ ఉంటాయి. ముఖ్యంగా అనంతగిరిలోని కటిక జలపాతం, డుంబ్రిగుడలోని చాపురాయి, దేవరపల్లిలోని శరయు జలపాతం, పెదబయలులోని పిట్టలబొర్ర వాటర్ఫాల్స్,బొంగదారి జలపాతం, ఒడిస్సా సరిహద్దుల్లోని ముంచింగిపుట్టులోని డుడుమ జలపాతం, జి. మాడుగుల మండలంలోని కొత్తపల్లి జలపాతం, చింతపల్లి మండలంలోని దారకొండ జలపాతం, పాడేరు మండలంలోని వంజంగి కొండలు, ఇలా ఎన్నో జలపాతాలు సందర్శకులను మైమరపిస్తున్నాయి. అయితే వాటర్ఫాల్స్ వద్ద సరైన సౌకర్యాలు లేక పోవడం వల్ల పర్యాటకులు కొంత ఇబ్బందులు పడుతున్నారు.

# తెలంగాణ గ్రూప్ 3 పరీక్షలకు పూర్తిస్థాయి ఏర్పాటు చేయాలి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (అఖండ భూమి):** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్ - 3 పరీక్షను పకడ్బందీగా, ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లావ కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో గ్రూప్ 3 పరీక్ష నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ నెల 17, 18 తేదీలలో జరిగే పరీక్షలకు ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో కామారెడ్డి పట్టణంలో 20 కేంద్రాలలో 8268 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, ప్రతీ కేంద్రంలో సి.సి.కెమరాలు ఏర్పాటు చేయాలని, ఆయా కేంద్రాల్లో ఎవరిని అనుమతించకూడదని తెలిపారు. అన్ని కేంద్రాలను పోలీసు అధికారులు ముందస్తుగా స్క్రీనింగ్ చేయాలని తెలిపారు. కేంద్రానికి ప్రహరీ గోడ లేనట్లయితే అదనంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతీ కేంద్రం వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటుతో పాటు బయో మెట్రిక్ అటెండెన్స్ తీసుకోవాలని తెలిపారు. అభ్యర్థులను కేంద్రంలోకి అనుమతించే ముందు వారిని క్షుణ్ణంగా పరిశీలించి పంపించాలని, మగ, ఆడ అభ్యర్థులను విడివిడిగా వెరిఫై చేయాలని అన్నారు. ప్రతీ కేంద్రంలో సి.సి.కెమెరాలు, ఫర్నిచర్, త్రాగునీరు, మరుగుదొడ్లు, మెడికల్ టీమ్ ఉండేవిధంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించే పరీక్షకు నాలుగు రూట్లలో జాయింట్ రూట్ అధికారులతో విట్ చేయాలని తెలిపారు. ఆయా కేంద్రాల్లో అవసరమైన ఇన్విగిలేటర్లను నియమించుకోవాలని తెలిపారు. ఈ నెల 14 న శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు సమయానుకూలంగా పరీక్షకు ముందు, పరీక్ష అనంతరం ఆర్టీసీ బస్సులను నడిపించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ ను ఆదేశించారు. పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని విద్యుత్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ సెంటర్ లో ఫస్ట్ ఎయిడ్ కిట్ తో పాటు ఏ.ఎన్.ఏం. లను నియమించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని ఆదేశించారు. అభ్యర్థులు %u+రాజ% పోర్టల్ నుండి హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో శానిటేషన్ నిర్వహించాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. అలాగే కేంద్రాల్లో ఎలాంటి పోస్టర్లు, హోర్డింగ్స్, ప్రచార సామాగ్రి లను తొలగించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను పరీక్షల నిర్వహణ సమయంలో మూసివేయించాలని పోలీసు అధికారులకు సూచించారు. పరీక్ష హాలులోకి ఎవరిని కూడా సెల్ ఫోన్ అనుమతించబోమని, కేవలం చీఫ్ సూపరింటెండెంట్ లకు మాత్రమే అనుమతిస్తామని పేర్కొన్నారు. బయటి వ్యక్తులు, మీడియా ప్రతినిధులను పరీక్ష కేంద్రల్లోకి అనుమతించకూడదని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష సమయానికి అర గంట ముందే హాజరు కావాలని, సెల్ ఫోన్, క్యాలికులేటర్, ఎలక్ట్రానిక్ గూడ్స్, గాడ్జెస్ లను, ఎలాంటివి పరీక్ష హాలులోకి అనుమతించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షలను సాఫీగా ఎలాంటి మాల్ ప్రాక్టీసు కు తావివ్వకుండా ప్రశాంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి. విక్టర్ , అదనపు ఎస్పీ కే.నరసింహ రెడ్డి, డిఎస్పీ నాగేశ్వర్ రావు , రీజనల్ కో ఆర్డినేటర్ కే.విజయకుమార్, ఇన్చార్జి మున్సిపల్ కమీషనర్ వేణు గోపాల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్రశేఖర్, జడ్పీ సిఈఓ చందర్, డి.ఈ. ఒ. రాజు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిడిపి పై ప్రజాప్రతినిధులకు శిక్షణ

## ఎంపీడీవో ఎస్ కే వి ప్రసాద్




**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** నేడుగ్రామపంచాయతీల అభివృద్ధి ప్రణాళిక లో భాగంగా మండలంలో ప్రజా ప్రతినిధులందరికీ మండల అభివృద్ధి కార్యాలయం సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి ఎస్ కె వి ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గ్రామపంచాయతీల అభివృద్ధి ప్రణాళిక సమావేశానికి ఎంపీపీ ,జడ్పిటిసి ,ఎంపీటీసీలు, సర్పంచ్లు, అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన అన్నారు. ముందుగా పంచాయతీ కార్యదర్శులకు డిజిటల్ అసిస్టెంట్లకు వివోఏలకు శిక్షణ నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు

# ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగను కలిసిన అశోక్ మాదిగ



**యర్రగొండపాలెం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** మాదిగలఆత్మీయ సమ్మేళనం ఒంగోలులో వేలాది మాదిగ ప్రజలతో విజయవంతంగా జరిగింది. కార్యక్రమానికి ప్రకాశం జిల్లా ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చేదురి అశోక్ మాదిగ ఆధ్వర్యంలో ఒంగోలుకు యర్రగొండపాలెం నుండి మాదిగ విద్యార్థులు భారీగా బయలుదేరి వెళ్లారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్య శ్రీ మందా కృష్ణ మాదిగ హాజరయ్యారు. మందకృష్ణ మాదిగను ప్రకాశం జిల్లా ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చేదురి అశోక్ మాదిగ మర్యాదపూర్వం కలిశారు. ఈ సందర్భంగా కృష్ణ మాదిగ మాట్లాడుతూ మాదిగ విద్యార్థులతో కలసి ఉద్యమాలలో కీలక పాత్ర పోషించాలని ఎమ్మార్పీఎస్ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని అన్నారు. విద్యార్థులకు మాదిగ రిజర్వేషన్ పోరాటం పట్ల చైతన్యం కల్పిస్తూ ముందుకు సాగాలని అన్నారు.

# మహిళల భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్సై అవినాష్



**కాట్రేనికోన నవంబర్ 12 (అఖండ భూమి):** కాట్రేనికోన మండలం, పల్లం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో అంబేద్కర్ కోనసీమ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కృష్ణారావు ఆదేశాల ప్రకారం డీఎస్పీ టి.యస్.ఆర్.కె.ప్రసాద్, సీఐ మోహన్ కుమార్ పర్యవేక్షణలో ఎస్సై అవినాష్ మహిళ సంరక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా చట్టాలు, డ్రగ్స్ దుర్వ్యసనాలు వల్ల కలిగే నష్టాలు, సైబర్ నేరాలు , గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాలల మీద లైంగిక వేధింపులు, బాలికలు మహిళల భద్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ శ్రీరాములు, పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

# మహిళా సంరక్షణపై విద్యార్థినులకు అవగాహన కల్పించిన ఎస్సై అశోక్





**ఆలమూరు నవంబర్ 12 (అఖండ భూమి):** మహిళలపై ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే వెంటనే 112కు కాల్ చేయాలని ఆలమూరు ఎస్ఐ ఎం అశోక్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో కొత్తూరు సెంటర్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం మహిళా సంరక్షణపై విద్యార్థినులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థినులకు సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడుల గురించి ఎస్సై అశోక్ వివరించారు. ఇంట్లో తల్లిదండ్రులు, పాఠశాలలో ఉపాధ్యాయుల మాట వింటే భవిష్యత్తు బాగుంటుందన్నారు. ముఖ్యంగా మొబైల్ ఫోన్స్ వినియోగం తగ్గించుకోవాలని విద్యార్థినులకు ఆయన సూచించారు. ఈవ్‌టీజింగ్, సోషల్ మీడియా, ఉమెన్ ట్రాఫికింగ్, చట్టాల గురించి వారికి వివరించారు. ఎవరైనా మిమ్మల్ని వేధిస్తుంటే 112 నంబర్‌కు కాల్ చేస్తే వెంటనే పోలీసులు స్పందిస్తారని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహణ




**త్రిపురాంతకం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలంలోని ముడివేముల గ్రామ రైతు సేవ కేంద్రం యందు మంగళవారం నాడు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం యందు మండల వ్యవసాయ అధికారి అయిన కే నీరజ పంటల యొక్క యాజమాన్యం గురించి, పంటలో వచ్చే చీడపీడల యొక్క నివారణ గురించి వివరించడం జరిగినది, అదేవిధంగా పంటలు యందు రసాయనాలను వాడకాన్ని తగ్గించాలని రైతు సోదరులను కోరడం జరిగింది. అదేవిధంగా రైతు సోదరులకు పంటల్లో వచ్చే వివిధ సమస్యల గురించి వారికి తక్షణమే పరిష్కారము అందే విధముగా "ఫార్మర్ చాట్ " అనే యాప్ ను వారి చేత వారి మొబైల్లో డౌన్లోడ్ చేపించడం జరిగినది. రైతులకు ఏ విధమైన డౌట్లు ఉన్న రైతు సేవ కేంద్రంలోని వ్యవసాయ సహాయకులైన లక్ష్మనాయకుని సంప్రదించాలని వివరించటం జరిగినది. ఈ కార్యక్రమం యందు గ్రామ వ్యవసాయ సహాయకులు లక్ష్మా నాయక్ మరియు రైతు సోదరులు పాల్గొనడం జరిగింది.

# ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలి

## రైతులకు 48 గంటల్లో వారి ఖాతాలో జమ.

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్.




**సూర్యాపేట, నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. సూర్యాపేట మండలంలోని పిల్లలమర్రి, బాలెంలా, రామన్నగూడెం,పిఎసిఎస్, ఐకెపి నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు, రైతులు తరలించిన ధాన్యం నిల్వలను, వాటి నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. మాశ్చరైజ్ మీటర్ ద్వారా ధాన్యం తేమశాతాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా రైతులు ధాన్యం తీసుకువచ్చేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు అనంతరం మిల్లులకు రవాణా దిగుమతి వేగంగా జరగాలని టాబ్ ఎంట్రీలు త్వరగా చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రైతులకు 48 గంటల్లో డబ్బులు వారి ఖాతాలో జమ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, పిఎసిఎస్ సీఈవో శ్యాంసుందర్ రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

అఖండ భూమి

బుధవారం 13-11-2024

## సుంకం రాం కీ ఆదర్శంగా తీసుకోండి..

ప్రభాస భారతీయుల హక్కుల సంక్షేమ అధ్యక్షుడు కోటపాటి నరసింహం..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్: 12 (అఖండ భూమి):** ఆర్మూర్ పట్టణం సామాన్య మధ్యతరగతి కుటుంబానికి చెందిన రాం కీ (32) యువకుడు ఆర్థిక సమస్యలతో సతమతమవుతూ కూడా ఎంబీఏ. బిటెక్ ఉన్నత చదువులు చదివి ఉద్యోగం రాలేదని నిరుత్సాహ పడకుండా ప్రభుత్వ. ప్రైవేట్ ఉద్యోగాలపై ఆధారపడకుండా తన ఉపాధిని తనే స్వయంగా సృష్టించుకుని నేటి యువతకు ఆదర్శంగా నిలిచిన రాం కీని ఆదర్శంగా తీసుకోవాలని ప్రభాస భారతీయుల హక్కుల సంక్షేమ వేదిక అధ్యక్షుడు కోటపాటి నరసింహం అన్నారు. మంగళవారం రాం కీని తన కార్యాలయానికి పిలిపించి ఆయనకు శాలువాతో సన్మానించి. (లోయ నుంచి శిఖరానికి) యండమూరి వీరేంద్రనాథ్ రచించిన పుస్తకాన్ని బహుకరించి మాట్లాడుతూ బాబా రాందేవ్ స్థాపించిన పతంజలి విశ్వవిద్యాలయంలో పీజీ పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తి చేసి అనంతరం దాన్నే వృత్తిగా వృత్తిగా భావించి శిక్షణ ఇవ్వడం ప్రారంభించాడని క్రమక్రమంగా దాన్ని ఆన్లైన్లో కూడా శిక్షణ ఇవ్వడం ప్రారంభించాడని. అక్కడినుండి అంచలంచలుగా ఎదిగి గత ఆరు సంవత్సరాల నుండి ఆన్లైన్. ఆఫ్లైన్ లో దేశ విదేశాలలో ఉన్న వారికి కూడా వారి వారి సమయాను కూలంగా రోజుకు ఆరుగంటలు శిక్షణ ఇస్తు నెలకు 30వేల నుండి 40వేలు సంపాదిస్తున్నాడని. అంతకుముందు భారత్ గ్యాస్ ఏజెన్సీ. నరేంద్ర డిగ్రీ కళాశాలలో లెక్చరర్ గా పనిచేసిన అనుభవం ఉందని నేటి యువత ఉద్యోగ రాలేదని కాలయాపన చేసే బదులు రాం కీని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు.

## ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు ఎస్సీ కులాల స్థానిక రిజర్వేషన్ అమలు చేయాలని వినతి పత్రం అందజేత

బొమ్మెర శ్రీనివాస్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (అఖండభూమి):** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారుల సమీక్ష సమావేశానికి వచ్చిన చైర్మన్ ను బొమ్మెర శ్రీనివాస్ బృందం కలిసి సమస్యలు వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్రంలో సగం భూభాగం ఏజెన్సీ ప్రాంతంలో ఎస్సీ కులాలకు టిఆర్ఎస్ ప్రభుత్వంలో స్థానిక రిజర్వేషన్ జడ్పిటిసి,ఎంపీటీసీ రిజర్వేషన్ జనరల్ లో కలపడం వలన ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలకు తీరని అన్యాయం జరిగిందని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఎస్సీ రైతులకు పంట రుణాలు పొందే అవకాశం లేకుండా పోయిందని,ఇల్లు లేని ఎస్సీ పేదలకు ఇల్లు ఇచ్చే అవకాశం లేకుండా తీరని అన్యాయం జరిగిందని కమిషన్ చైర్మన్ ముందు గోడువెల్లబుచ్చారు. స్పందించిన కమిషన్ ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకపోతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర సీనియర్ నాయకులు గొడ్ల మోహన్ రావు,దాసరి యాకయ్య, మందా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నూడా విస్తరణ నిలిపివేయాలి



మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి. పిసిసి అధ్యక్షుడిని కోరిన కలిగోట గంగాధర్..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్: 12 (అఖండ భూమి):** ఆర్మూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్ పాత్రికేయులతో మంగళవారం సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ లబ్ధి కోసం నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ విస్తరించేందుకు చూస్తున్నారని ఆయన ఆరోపించారు. నగరపాలక సంస్థతో పాటు బోధన్ ఆర్మూర్ భీమ్గల్ మున్సిపాలిటీలతోపాటు 541 గ్రామపంచాయతీలు ఉన్నాయని. రూరల్ పరిధిలో ఆర్మూర్ అసెంబ్లీకి సంబంధించిన 73 గ్రామాలు నూడ పరిధిలో ఉండగా. నూడ పరిధిని ఇంకా విస్తరించాలని చూస్తున్నారన్నారు. బోధన్ ఆర్మూర్ భీమ్గల్ మున్సిపల్ తో పాటు 380 గ్రామపంచాయతీలను కూడా పరిధిలోకి నూడాను తీసుకురావాలనే ఆలోచనలు విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నూధ ఏర్పాటు అయితే బోధన్. భీమ్గల్ ప్రాంత ప్రజలు కార్యాలయానికి వచ్చి పనులు చేయించుకోవడానికి ఇబ్బందులు పడతారని అన్నారు. చిత్తశుద్ధి ఉంటే ఆర్మూర్ భీంగల్ మున్సిపాలిటీలను డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలన్నారు. గతంలో ఆర్డీవో కార్యాలయం నిజామాబాదులో ఉంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని భావించే ఆర్మూర్లో ఆర్డీవో కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. నుడాను విస్తరించకుండా చూడాలని మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లను కోరారు. ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పోల్కం వేణు. ఉపాధ్యక్షుడు ఆరే రాజేశ్వర్ పాల్గొన్నారు.

## హాస్టల్ వార్డెన్.. కుక్ వాచ్మెన్ స్లీపర్ లపై బదిలీ వేటు

హాస్టల్ పిల్లల పట్ల దురుసుగా ప్రవర్తించడమే కారణం..

ప్రజావాణి లో ఫిర్యాదు చేసిన బీసీ సంఘం జిల్లా కార్యదర్శి ద్యాగ శేఖర్..

తనిఖీ చేసి వేటు వేసిన బీసీ డెవలప్మెంట్.. బీసీ వెల్ఫేర్ అధికారులు..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్: 12 (అఖండ భూమి):** ఆర్మూర్ పట్టణం రామ్ నగర్ లోని వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహంలో వార్డెన్ శ్యామల విద్యార్థులకు పప్పు నీళ్ల చారు. విద్యార్థులతో వెట్టి చాకిరి చేయిస్తున్నారని. కుక్. వాచ్మెన్ స్వీపర్ విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ. ప్రశ్నిస్తే విద్యార్థులకు చితకబాదుతున్నారని విద్యార్థులు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించిన వీడియోలు వైరల్ కావడంతో బిసి విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి ద్యాగ శేఖర్ సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో జిల్లా బీసీ డెవలప్మెంట్ అధికారి స్రవంతి. అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి గంగాధర్ నరసయ్యలను విచారణ చేయాలని ఆదేశించగా విచారణ చేసిన అధికారులు హాస్టల్ వార్డెన్ శ్యామల. కుక్. వాచ్మెన్. స్వీపర్లను బదిలీ చేసినట్లు తెలిసింది. ఇలా ఒకచోట అనే కాదు చాలా హాస్టల్లో నమ్ముకుని వచ్చిన విద్యార్థులకు సొంత పిల్లల్లాగా చూసుకునే వసతి గృహాల వార్డెన్లు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ. పిల్లల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ దేవాలయాల లాంటి హాస్టల్ లకు చెడ్డ పేరును తెస్తున్నారు. ఇప్పటికైనా హాస్టల్ వార్డెన్లు స్పందించి విద్యార్థులకు ప్రేమానురాగాలు పంచాలి కానీ భయపెట్టవద్దని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.




# రూపాయి పతనం




డాలర్తో పోలిస్తే రూపాయి విలువ రికార్డు స్థాయికి పడిపోవడం ఆందోళన కలిగిస్తున్నది. అమెరికా అధ్యక్షునిగా డొనాల్డ్ ట్రంప్ విజయం కలిగించిన స్ఫూర్తితో డాలర్ బలపడటం అందుకు ప్రధాన కారణం. విశ్వ విపణిలో డాలర్కు డిమాండ్ అంతకంతకూ పెరుగుతున్నది. మరోవైపు మన దేశంలోని విదేశీ మారక నిల్వలు తగ్గిపోతున్నాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు వాటాలను వేగంగా వదిలించుకుంటున్నారు. దీనివల్ల గత అక్టోబర్లో 11 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు ఎగిరిపోయాయి. నవంబర్లో మరో 2 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ జరిగింది. భారతీయ షేర్ల ధరల అతి ఉగ్గడింపు, 2వ త్రైమాసికంలో లాభాలు తగ్గిపోవడం వల్ల విదేశీ ఇన్వెస్టర్లు ఆసక్తి కనబరచడం లేదు. వీటన్నింటి ప్రభావం వల్ల నవంబర్ 12వ తేదీన రూపాయి మారకం విలువ రూ.84.40కు పడిపోయింది. స్థిరీకరణకు రిజర్వ్ బ్యాంకు చర్యలు చేపడుతున్నప్పటికీ రాబోయే రోజుల్లో రూపాయి మారకం విలువ మరింతగా ఒత్తిడి ఎదుర్కోక తప్పదనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ట్రంప్ గెలుపు భారత్కు సవాళ్లతో పాటు అవకాశాలను ఆవిష్కరిస్తున్నదని అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలపై ఎస్బీఐ రూపొందించిన నివేదిక తెలిపింది. ట్రంప్ రెండో విడత పాలనాకాలంలో రూపాయి విలువ 8-10 శాతం తగ్గిపోతుందని అంచనా వేసింది. అమెరికా ఎన్నికల పర్యవసానంగా భారీగా తగ్గిన రూపాయి విలువ డాలర్ మారకంలో మొదట్లో తగ్గినా తదనంతర కాలంలో అది పుంజుకుంటుందని ఎస్బీఐ నివేదిక ధీమా వ్యక్తం చేయడం గమనార్హం. ప్రపంచంలో అత్యధిక విలువ కలిగిన కరెన్సీల్లో డాలర్కు ప్రత్యేక స్థానమున్నది. అంతర్జాతీయ వాణిజ్యానికి డాలర్నే ఎక్కువగా వినియోగిస్తుంటారు. భారత్ కూడా డాలర్ మీదే అధికంగా ఆధారపడుతున్నది. రకరకాల సమస్యల కారణంగా డాలర్ మారకం నుంచి బయటపడే ప్రయత్నాలు ఇటీవలి కాలంలో ఊపందుకున్నాయి. ముఖ్యంగా బ్రిక్స్ వేదికగా ఇందుకు సంబంధించి స్పష్టమైన ఎజెండా రూపుదిద్దుకుంటున్నది. అక్టోబర్ 24న రష్యాలోని కజాన్లో జరిగిన బ్రిక్స్ సదస్సులో భారత్ సహా సభ్యదేశాలు డాలర్కు ప్రత్యామ్నాయం గురించి ఒక ప్రకటన చేశాయి. సభ్య దేశాల్లోని కేంద్ర బ్యాంకుల సమన్వయంతో కొత్త చెల్లింపుల వ్యవస్థ ఏర్పాటుచేయాలని తీర్మానించుకున్నాయి. తమ మధ్య వాణిజ్యానికి డాలర్ బదులుగా తమ తమ సొంత కరెన్సీల్లో చెల్లింపులు జరపడం ద్వారా ఇది సాధ్యమని భావిస్తున్నాయి. ఇది అమెరికాకు ఏ మాత్రం ఇష్టం లేదు. డాలర్ను ఇండియా వదిలేస్తే దిగుమతులపై వంద శాతం సుంకం విధిస్తానని ఎన్నికల ప్రచారం సందర్భంగా ట్రంప్ బెదిరించారు. అమెరికా ఆంక్షల కారణంగా రష్యా నుంచి రూపాయి మారకంతోనే భారత్ చమురు దిగుమతి చేసుకుంటున్నది. చైనా కూడా తన కరెన్సీని వినియోగించి రష్యా వద్ద చమురు కొంటున్నది. ఇటీవలే బ్రిక్స్ సభ్యత్వం తీసుకున్న మరో చమురు దేశం ఇరాన్కూ ఇదే విధానాన్ని విస్తరించే అవకాశాలు దండిగా కనిపిస్తున్నాయి. దీర్ఘకాలికంగా తమ తమ కరెన్సీలను బలోపేతం చేసే దిశగా భారత్ సహా బ్రిక్స్ దేశాలు అడుగులు వేయడం శుభపరిణామం.

## గంజాయి మొక్కను పెంచుతున్న నిందితుడు అరెస్టు

**బెల్లంపల్లి నవంబర్ 12(అఖండ భూమి):** బెల్లంపల్లి తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇడిదినేని నాగయ్య (తాండూరు బారెవాడ ) ఇంటి సమీపంలో గంజాయి మొక్కను పెంచుతున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో కలిసి వెళ్లి దాడి చేసి పట్టుకోవడం జరిగిందన్నారు.తన ఇంటి పెరటిలో మొక్కను పెంచుతున్నట్లు సమాచారం రావడంతో అట్టి మొక్కను స్వాధీన పరుచుకొని నాగయ్య పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. గంజాయి,నిషేధిత మత్తుపదార్థాల గురించి ప్రజలకు ఏమైనా సమాచారం తెలిసిన ఎడల స్థానిక పోలీసులకు సమాచారం అందించాల్సిందిగా కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం



వైసీపీ అధ్యక్షుడు జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. జగన్ బెయిల్ రద్దు చేయాలని, కేసు విచారణను హైదరాబాద్ నుంచి మరో రాష్ట్రానికి మార్చాలని కోరుతూ ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు సుప్రీంకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్కుమార్ ధర్మాసనం విచారణ జరిపింది. విచారణ ప్రారంభం కాగానే పిటిషన్ ఏపీకి చెందినదని జగన్ తరఫు న్యాయవాది బెంచ్కు చెప్పారు. మారిన పరిస్థితుల్లో కౌంటర్ దాఖలుకు కొంత సమయం కావాలని సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోరారు. స్పందించిన జస్టిస్ సంజయ్కుమార్ 'నాట్ బిఫోర్ మీ' అనడంతో పిటిషన్లు మరో ధర్మాసనానికి బదిలీ చేశారు. జస్టిస్ అభయ్ ఏఎస్ ఓకా నేతృత్వం వహించే ధర్మాసనం ముందుకు పంపాలని రిజిస్ట్రీకి సూచించారు.

## బీబీపేట ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (అఖండ భూమి):** కామారెడ్డి జిల్లా బిబిపేట్ మండల్ పెద్దమ్మ ఆలయ కమిటీ ఎన్నుకున్నట్లు ముదిరాజ్ సంఘం సభ్యులు సోమవారం తెలిపారు.నూతన కార్యవర్గం అధ్యక్షుడిగా ఎన్నుకోబడ్డ దోమల సిద్ధ, రాములు ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరివి నర్సింలు సన్మానం చేయడం మాజీ గుడి కమిటీ అధ్యక్షులు ఎమ్మార్ చంద్రం కు కూడా సన్మానం చేయడం ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు క్యాషియర్ గా ప్రచార కార్యదర్శి గుడికంటి నంబల్స్ కు కూడా అందరికీ సన్మానం ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరివి నర్సింలు , పెద్దమ్మ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం బిబిపేట గ్రామంలో లో 12 పాండిదారులు, పెద్దమనుషులకు కొత్త కమిటీ ఎన్నుకో పడ్డం వల్ల మన ఓట్లు ఎలాగైనా చీరకుండా ఒకే తాటిపై ఉండి సాధిస్తామని అందరం ఏకతాటిపై ఉండి అచ్చే సర్పంచి ముదిరాజులే విజయం సాధించే విధంగా చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు ఎంపీటీసీ నామినేషన్ పోస్టు ముదిరాజులకు ఇవ్వాలని ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తెలపడం జరిగింది.

## ప్రభుత్వ అధికారులపై దాడి

నల్ల భ్యాడ్జీలు ధరించి నిరస



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (అఖండ భూమి): వికారాబాద్ జిల్లాలో ప్రభుత్వ అధికారులపై జరిగిన దాడి అమానుషం అని పంచాయతీ రాజ్ మినిస్ట్రీరియల్ ఎంప్లాయిస్ యూనియన్ బ్లాక్ ప్రధాన కార్యదర్శి నిజ్జని శ్రీకాంత్ తెలిపారు. దాడి కి నిరసనగా భోజన విరామ సమయంలో నల్ల భ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల్లో ఉన్న ఉద్యోగుల పై దాడి చేయడం పాశవికం అన్నారు. ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా అంటూ నిబద్ధతతో పనిచేస్తున్న ఉద్యోగులపై దాడి సమంజసం కాదన్నారు. ప్రజాస్వామ్యంలో దాడులు సరి కాదన్నారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా చట్ట ప్రకారం శిక్షించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ ఉద్యోగుల సంఘం బ్లాక్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ఉద్యోగులు మనోహర్, మానిక్ రావు , రాజు, రజనీ , శ్రీనివాస్ , వెంకటేష్, ప్రశాంత్, సత్యం పాల్గొన్నారు.

## బెల్లంపల్లి లో లక్ష దీపోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి దంపతులు





**బెల్లంపల్లి నవంబర్ 12(అఖండ భూమి):** బెల్లంపల్లి పట్టణంలోని ఏఎంసీ మైదానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని గడ్డం రమ-వినోద్ వెంకటస్వామి ఆధ్వర్యంలో కార్తీక లక్ష దీపోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రవచనకర్త డా.బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి,విచ్చేసి ప్రవచనాలు చేసారు. వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య ఎమ్మెల్యే గడ్డం రమ వినోద్ దంపతులు మహాన్యాసపూర్వక రుద్రాభిషేక సహిత లక్ష పుష్పార్చన సహిత శ్రీ భూనీళ సమేత వేంకటేశ్వర, శివ పార్వతుల కళ్యాణంలో పాల్గొని పూజలు చేసారు. కార్తీక మాసం హరిహరులకు ఎంతో ప్రీతికరమైన మాసం. ఈ మాసంలో కార్తీక దీపారాధన అందరికీ శ్రేయస్కరం,కనుక ప్రజలందరి క్షేమం, లోక కళ్యాణార్థం,ఆధ్యాత్మిక భక్తి భావన ప్రజలలో పెంపొందించి హరిహరుల అనుగ్రహం మనందరిపై ఉండాలని చేసే గొప్ప కార్యక్రమముఈ కార్యక్రమంలో ప్రజలు,వేలాదిగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో దీపాలు వెలిగించడం జరిగింది.ఈ దీపోస్తావా కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత,మాజీ మున్సిపల్ చైర్మన్,మునుమందా స్వరూప రమేష్,పట్టణ ప్రముఖులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు...

## ప్రభుత్వ ఆదేశాల ననుసరించి అవసరమైన పక్షంలో నిబంధనల మేరకు ఎన్యుమరెటర్లను నియమించుకోవాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిది నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** అన్నారు. మంగళవారం కలెక్టరేట్ నుండి జిల్లాలోని తహసీల్దార్లు, ఏం.పి.డి.ఒ., మండల ప్రత్యేక అధికారులతో ఇంటింటి సమగ్ర సర్వే పై మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతీ ఎన్యుమరేటర్ రోజుకు 15 నుండి 20 వరకు ఇళ్లకు సంబంధించిన సమాచారాన్ని సేకరించాలని, అందుకు అవసరమైన పక్షంలో ఎన్యుమ రిటర్లను నియమించుకోవాలని సూచించారు. ఎన్యుమరేషన్ బ్లాక్ ల వారీగా సమీక్షిస్తూ కొంతమంది తక్కువ ఎన్యూమ రేషన్ చేస్తున్నారని, వారు త్వరత్వరగా సమాచారాన్ని సేకరించాలని, కనీసం 15 ఇళ్ల సమాచారం సేకరించాలని తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ ఏరియాలో కూడా ఎన్యుమరేషన్ వేగవంతం చేయాలని ఆదేశించారు. అవసరమైన పక్షంలో మెప్మ సిబ్బందిని నియమించుకోవాలని తెలిపారు.ఏం.ఎల్.సి. కి సంబంధించిన ఓటరు నమోదు ఫారాలు పెండింగులో ఉన్నాయని, వాటిని త్వరగా ప్రాసెస్ చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. సమగ్ర సర్వే నిక్షిప్తం కోసం అవసరమైన కంప్యూటర్ లు, కంప్యూటర్ ఆపరేటర్ ల వివరాలు ఆయా మండల పరిషత్ అధికారులు స్ప్రెడ్ షీట్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, సీపీఓ రాజారాం, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## బెల్లంపల్లి ఉచిత కంటి పరీక్ష శిబిరం








**బెల్లంపల్లి నవంబర్ (అఖండ భూమి):**మంగళవారం రోజున లయన్స్ క్లబ్ ఆఫ్ సింగరేణి ఆధ్వర్యంలో శాంభవి ఐ విజన్ సెంటర్ బెల్లంపల్లి ఆవరణంలో ఉచిత మెగా కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో 65 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 11 మంది శుక్లాలను గుర్తించి వారిలో 7 మందిని(ఎస్ సీ సీఎల్ %ఈ% ఈ.హెచ్.ఎస్ కార్డు హోల్డర్) హెల్త్ ఇన్సూరెన్స్ ఉన్న వారిని శరత్ మాక్సి విజన్ ఐ హాస్పిటల్ హనుమకొండ, 4 మందిని ల్లయన్స్క్లబ్ బెల్లంపల్లి ఐ హాస్పిటల్ లో ఉచిత కంటి ఆపరేషన్ కోసం, 7 ఆపరేషన్ నిమిత్తం ప్రత్యేక వాహనంలో శరత్ మాక్సివిజన్ హనుమకొండ వారికి ఎలాంటి రవాణా కర్చులు లేకుండా తరలించామని కంటి పరీక్షానిపుణులు,క్లబ్ అధ్యక్షులు కొంకటి అంజయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ లయన్ వంగల చక్రపాణి, శరత్ మాక్సిజన్ కంటి పరీక్ష నిపుణులు రఘు,వారి సిబ్బంది, శాంభవి ఐ విజన్ సెంటర్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు...



# టోన్డ్ బాడీతో గుబులు రేపుతున్న పూజా



అందానికి అందం, అద్భుత నటప్రతిభతో మెప్పించిన నటి పూజా హెగ్డే. ఏడెనిమిదేళ్ల పాటు కెరీర్ కోసం పాకులాడిన పూజా అటుపై అనూహ్యంగా బ్యాక్ టు బ్యాక్ విజయాలతో స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. టాలీవుడ్ అగ్ర హీరోలందరి సరసనా ఈ భామ నటించింది. తెలుగులో వరుణ్ తేజ్ సినిమాతో ఆరంగేట్రం చేసిన ఈ బ్యూటీ బాలీవుడ్ లో హృతిక్ సరసన మొహంజోదారో చిత్రంలో నటించింది. అటుపూ పూజా జర్నీ ఆసక్తికరం. ఈ బ్యూటీ ఇటీవల సౌత్ తో పాటు బాలీవుడ్ లోను నటిస్తూ బిజీగా ఉంది. మరోవైపు సోషల్ మీడియాల్లో భారీగా ఫాలోవర్స్ అనుసరిస్తున్నారు. ఇంతలోనే తాజా ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో అగ్గి రాజేసే ఫోటోషూట్ ని షేర్ చేసింది. ఈ కొత్త లుక్ లో పూజా టోన్డ్ బాడీ గుబులు రేపుతోంది. ఎంపిక చేసుకున్న టాప్ అంతే అందంగా కుదిరింది. తన బేసిక్ టాప్‌ని అవిషి దయాల్ క్రా ఫ్యాషన్ లేబుల్ %ూాణఖ% నుండి ఎంపిక చేయగా, కస్టమ్ బ్లాక్ బెలూన్ ప్యాంట్ ని దీనికి జోడించింది. ఈ ఫిగర్-హగ్గింగ్ టాప్ ఓవర్‌సైజ్డ్ ప్యాంట్ అంతే ప్రత్యేకంగా కుదిరింది. ఓవరాల్ గా ఈ లుక్ క్లాస్సీ అనొచ్చు. పూజా హెగ్డే తన ఆన్ ఫ్లీక్ ఫ్యాషన్ ఎంపికలతో మనల్ని ఆశ్చర్యపరచడంలో ఎప్పుడూ విఫలం కాదు. మరొక లుక్‌లో, సుప్రియా ముంజాల్ లేబుల్ నుండి పసుపు రంగు బాడీకాన్ దుస్తులలో కనిపించింది. పసుపు రంగు బాడీకాన్ నెక్‌లైన్ థై స్లిట్ లుక్ తో మతులు చెడగొట్టింది. భారతీయ ట్రెడిషన్ లేదా పాశ్చాత్య రూపంలో కనిపించినా.. పూజా హెగ్డే ఎలాంటి స్టైల్ స్టేట్ మెంట్‌కి అయినా సరిగ్గా సరిపోయే అందం. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. పూజా హెగ్డే ప్రస్తుతం తెలుగు, తమిళంలో నటిస్తూనే హిందీ చిత్రసీమలో క్రేజీగా అవకాశాలు అందుకుంటోంది. ఇటీవల షాహిద్, వరుణ్ ధావన్ లాంటి స్టార్ల సరసన అవకాశం దక్కించుకుంది. షాహిద్ కపూర్‌తో కలిసి నటించిన దేవా లాంటి యాక్షన్ థ్రిల్లర్‌లో పూజా హెగ్డే కనిపించనుంది. అంతే కాకుండా దళపతి విజయ్ రాజకీయాల్లోకి రాకముందు ప్రకటించిన దళపతి 69, అలాగే సూర్య 44 వంటి ప్రతిష్టాత్మక పాన్ ఇండియా ప్రాజెక్టులలో కూడా కనిపిస్తుంది.

## మహా నగరంలో
# శివాని బోల్డ్ లుక్

శివాని రాజశేఖర్ తాజాగా అమెరికా మహానగరం న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్‌లో తీసుకున్న ఫోటోలు సోషల్ మీడియాను హీటెక్కిస్తున్నాయి. బోల్డ్ మరియు గ్లామరస్ లుక్ తో ఉన్న ఈ ఫోటోలు ఆమె అభిమానులను అబ్బురపరుస్తున్నాయి. ఈ ఫోటోలో శివాని బ్రౌన్ కలర్ డ్రెస్సులో హైహీల్స్ ధరించి న్యూయార్క్ వీధుల మధ్య తన గ్లామర్ ను ప్రదర్శించింది. ఆమె సింప్లిసిటీ, కాన్ఫిడెన్స్ ఒక ప్రత్యేక ఆకర్షణను తీసుకొచ్చాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె పోస్ట్ చేసిన ఈ ఫోటోలకు మంచి రెస్పాన్స్ వస్తోంది. "లివింగ్ లెజెండ్" అంటూ తన ఫ్రెండ్‌ని ట్యాగ్ చేసి ఈ ఫోటోలను షేర్ చేసింది శివాని. సాధారణ డ్రెస్సులోనే శివాని తన ఫ్యాషన్ స్టేట్‌మెంట్‌ను ప్రదర్శిస్తూ, స్టైలిష్ లుక్ తో మెరిసిపోయింది. ఈ ఫోటోలు చూసిన నెటిజన్లు శివాని గ్లామర్ కి ఫిదా అవుతూ బ్యూటీ ఇన్ బౌల్డ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. శివాని రాజశేఖర్ గతంలో కూడా పలుసార్లు తన గ్లామర్ ఫోటోషూట్స్ తో ఆకట్టుకుంది. ఆమె ఫోటోషూట్స్‌లోని స్టైల్, కాన్ఫిడెన్స్ తో యువతకు ఫ్యాషన్ ఐకాన్ గా మారింది. ఈ ఫోటోలు ఆమెకు వచ్చిన భారీ ఫాలోయింగ్‌కు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. ప్రతి ఫోటోలో గ్లామర్ ని ప్రదర్శిస్తూ కూడా తన ప్రొఫెషనల్ లుక్ ని కాపాడుకోవడం ఆమె ప్రత్యేకత. మరికొందరు అభిమానులు శివాని రాజశేఖర్‌ని అందాల బోమ్మ అని అంటున్నారు. టాలీవుడ్ లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని శివాని ప్రయత్నిస్తుండగా, ఇలాంటి ఫోటోలు ఆమెకు మరింత క్రేజ్ ను తీసుకొస్తున్నాయి. ప్రస్తుతం కొన్ని సినిమాల్లో బిజీగా ఉన్న శివాని మంచి హిట్ కోసం ఎదురుచూస్తోంది. అద్భుతం అనే సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన శివాని చివరగా గత ఏడాది కోట బోమ్మలి సినిమాలో కనిపించింది. ప్రస్తుతం మరో రెండు సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్.






# అనుపమ.. చీరలో చందమామ

మలయాళ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ ప్రకృతి మధ్య విహరిస్తూ అందమైన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసుకుంది. అభిమానులకు అమ్మడు తన కొత్త లుక్‌ను పరిచయం చేసిన విధానం చాలా డిఫరెంట్ గా ఉంది. అందమైన చీరలో ప్రకృతి సోయగాల మధ్య ఆమె హాయిగా నవ్వులు చిందిస్తూ కనిపిస్తుండటంతో ఈ ఫోటోలు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. / అనుపమ తన చిరునవ్వుతోనే ఎట్రాక్ట్ చేస్తోంది. ఇక ఆమె చీర అందానికి పెద్ద ఎత్తున పాజిటివ్ రియాక్షన్స్ వస్తున్నాయి. ఈ ఫోటోల్లో అనుపమ చెట్లతో కూడిన ప్రదేశంలో ఉత్సాహంగా, ఆహ్లాదంగా విహరిస్తూ కనిపించారు. ఆమె చీర, ఆ చీరపై పడిన పగటిపొద్దు కిరణాలు ఆమె అందాన్ని మరింత మెరిపిస్తున్నాయి. అలా సాంప్రదాయబద్ధమైన చీరలో తన అందాన్ని ఎలివేట్ చేస్తూ అనుపమ చూపిన నవ్వులు నెటిజన్లకు కనువిందుగా మారాయి. "కాదల్ ముగమ్ కందుకోండేన్" అంటూ అనుపమ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వైరల్ అవుతున్నాయి. ఆమె చీరలో ఈ అందమైన ఫోటోలు చూసిన అభిమానులు కాస్తా ఔరా అనకుండా ఉండలేకపోతున్నారు. ప్రాచీన గమకాలు ఉన్న ఈ చీరలో ఆమె అందం ఒక సరికొత్తగా మెరిసిపోతోంది. ఇక అనుపమ తాజా ప్రాజెక్టులు పరిశీలిస్తే, "టిల్లు స్క్వేర్" సినిమాలో తన గ్లామర్ పాత్రతో కొత్తదనం చూపించి, ప్రేక్షకులను ఎట్రాక్ట్ చేశారు. అనుపమ ఇటీవల రెగ్యులర్ కమర్షియల్ పాత్రలు కాకుండా ప్రాధాన్యత ఉన్న పాత్రలను మాత్రమే ఎంపిక చేసుకుంటూ సుదీర్ఘ కెరీర్ కోసం అడుగులు వేస్తున్నారు. గ్లామర్‌తో పాటు, కథానాయకిగా విలువైన పాత్రలను పోషించాలనే ఆమె దృక్పథం అభిమానులకు ప్రత్యేకంగా ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం అనుపమ తెలుగులో పాన్ ఇండియా సినిమాల్లో నటించడానికి సిద్ధమవుతున్నారు. బాలీవుడ్‌లోనూ అవకాశాల కోసం ఆలోచిస్తున్న అనుపమ, త్వరలో మరిన్ని కొత్త సినిమాల్లో కనపడతారని అభిమానులు ఆశాభావంతో ఉన్నారు. ఇక ప్రస్తుతం ఆమె చేతిలో 4 మలయాళం సినిమాలు ఉన్నాయి. అలాగే మూడు తమిళ సినిమాలు ఉన్నాయి. మరి ఆ సినిమాలు అనుపమకు ఎలాంటి విజయాన్ని అందిస్తాయో చూడాలి.



## పింక్ లో ఉప్పెన పాప..
# సొగసు చూడతరమా

టాలీవుడ్ గ్లామరస్ క్యూట్ బ్యూటీ కృతి శెట్టి ఈమధ్య కాస్త స్లో అయ్యింది. మొదట్లో వరుసపెట్టి అవకాశాలు అందుకున్న అమ్మడు ఒక్కసారి రెమ్యునరేషన్ ను కోటి దాటించేసింది. ఇక ఎవరికి అందనంత ఎత్తులో వెళుతుందని అందరూ అనుకున్నారు. కానీ అమ్మడు ఆ తరువాత వరుస డిజాస్టర్స్ తో ఒక్కసారిగా డౌన్ అయ్యింది. ఇక సినిమాల ఫలితాలు ఎలా ఉన్నా కూడా తన గ్లామర్, మాడర్న్ స్టైల్‌తో యూత్‌ని ఎంతగానో ఆకర్షిస్తోంది. / సౌత్ ఇండస్ట్రీలోని ఇతర కథానాయికల కంటే తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్న ఈ అందాల రాశి, తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో పింక్ డ్రెస్‌లో మెరిసిపోతూ కొన్ని స్టైలిష్ ఫోటోలను పోస్ట్ చేసింది. కృతి తన డ్రెస్సింగ్ స్టైల్ లో ప్రతి చిన్న డీటైల్‌ని బాగా హైలైట్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ పింక్ అవుట్‌ఫిట్‌లో ఉన్న కృతి ఫోటోలు చూస్తుంటే ఒక వైపు ఆమె సాఫ్ట్‌నెస్‌ను హైలైట్ చేస్తూనే, మరొక వైపు ఆమె ఫ్యాషన్ సెన్స్‌కి సంబంధించిన లోతైన అనుభవాన్ని తెలియజేస్తున్నాయి. ఈ డ్రెస్‌లో కృతి, సాంప్రదాయాన్ని, లేటెస్ట్ ఫ్యాషన్ ట్రెండ్ ను కలగలిపి సరికొత్తగా కనిపించింది. ఈ డ్రెస్సింగ్‌తో ఆమె తనను తాను ఫ్యాషన్ ఐకాన్‌గా నిలబెట్టుకునే దిశగా అడుగులు వేస్తుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ ఫోటోలు కేవలం అందరి దృష్టిని ఆకర్షించడమే కాకుండా, సోషల్ మీడియాలో ఫ్యాన్ ఫాలోయింగ్ ను పెంచుతోంది. కృతికి సోషల్ మీడియాలో ఉన్న ఫాలోవర్స్ నుండి ఈ పిక్స్ కు అమితమైన స్పందన లభించింది. ఇక ఆమె కెరీర్ విషయానికి వస్తే ఉప్పెన సినిమాతో సాలీడ్ ఎంట్రీ ఇచ్చిన కృతి ఆ తరువాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు లాంటి సినిమాలతో వరుస హిట్స్ సొంతం చేసుకుంది. ఇక వాటి తరువాత ఆమె చేసిన సినిమాలు వరుసగా ఫ్లాప్స్ అయ్యాయి. ఇటీవల వచ్చిన మనమే సినిమా కూడా పెద్దగా ఆకట్టుకోలేదు. ప్రస్తుతం తమిళంలో రెండు సినిమాలు చేస్తోంది. అలాగే తెలుగులో కూడా ఆమె మీడియం రేంజ్ హీరోతో ఛాన్స్ అందుకున్నట్లు టాక్.



Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559